వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శుక్రవారం 29, సెప్టెంబర్ , 2023 16 పేజీలు

## మంత్రి హరీష్‌రావుకు ఘనస్వాగతం



16లో..

# తరుముకొస్తున్న ఎన్నికలు..

2 లో..

ప్రచార హోరులో పార్టీలు

దూసుకెళ్తున్న బిఆర్ఎస్

కంగారులో కాంగ్రెస్, కమలం

ఓరుగల్లులో హీటెక్కిన రాజకీయం



**హన్మకొండ,ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం జోరందుకున్న నేపథ్యంలో ఓరుగల్లు ఉమ్మడి జిలాల్లోని ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టాయి.ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా జనగామ మినహా 11 అసెంబ్లీ స్థానాలకు అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి, సంక్షమ పథకాల ప్రచారంతో ఎమ్మెల్యేలు దూసుకెళ్తున్నారు. కాగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, కమలం పార్టీల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు ఇంకా ఖరారు కాకపోవడంతో కాంగ్రెస్, కమలం పార్టీల్లోని ఆశావాహులతో పాటు పార్టీ శ్రేణుల్లో సైతం కంగారు పడుతున్నారు. ఇటీవలనే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను ప్రకటించిన విషయం తెలిసిందే.




# అభివృద్ధి పథంలో ములుగు



2 లో..

- ములుగు గిరిజన ప్రాంతం సిఎం కేసిఆర్ తోనే అభివృద్ధి
- ఇంటింటికి కేసిఆర్ సంక్షేమ పథకాలు
- కళ్యాణలక్ష్మీ పథకానికి ములుగు స్ఫూర్తి
- 14 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు
- రూ. 180 కోట్లతో వైద్య కళాశాల, రూ. 2.36 కోట్లతో 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మారుమూల గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని, అందులో భాగంగానే ములుగు జిల్లాను సిఎం కేసిఆర్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ములుగు జిల్లా లో గురువారం ఆయన మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే సీతక్క, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జలవనరుల అభివృద్ధి చైర్మన్ వి. ప్రకాశ్ రావు, ములుగు జడ్పీ చైర్మన్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

## ఓట్లకోసం రాలే కష్టాలు.. చెప్పుకోవడానికి వచ్చా..



8లో..

- సేవ చేస్తుంటే సమాజానికి దూరం చేయాలని చూస్తున్నారు
- 15ఏండ్లుగా నాకుటుంబాన్ని బదనాం చేస్తున్నారు
- కనికరం లేని కాంగ్రెసోళ్లు మన కష్టాలను చూడలేదు
- దళారుల కోసమే కాంగ్రెసోళ్లు ధరణీని వద్దంటున్నారు
- ప్రజా ఆశీర్వాద యాత్రలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

**మహముత్తారం, ప్రభాతవార్త :** ఎన్నికల కోసమో ఓట్ల కోసమో మీవద్దకు రాలేదని.. తల్లిదండ్రులు, అక్క, చెల్లెలు, అన్నదమ్ములుగా మమ్మల్ని భావించి కష్టాలు చెప్పుకోవడానికే వచ్చాననని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా గురువారం మహముత్తారం మండలం యామన్‌పల్లిలో బుధవారం రాత్రి బస చేసిన ఆయన గురువారం పాదయాత్రను కొనసాగించారు.

## సేంద్రియ వ్యవసాయ పద్ధతులు భేష్

**పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** భూసార యాజయాన్య పద్ధతులు అవలంభిస్తున్న కార్యక్రమాలు విధానంపై భేష నాబార్డ్ జియం డాక్టర్ హరిగోపాల్ అన్నారు.గురువారం పర్వతగిరి మండలంలోని ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం మరియు మారి స్వచ్ఛంధ సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టు కార్యక్రమాల కొరై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.



16లో..

నాబార్డ్ జియం డాక్టర్ హరిగోపాల్

# తరుముకొస్తున్న ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి..)

కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతో పాటు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల కార్డులతో తెలంగాణ రాష్ట్రంలో ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడబోతుందన్న ప్రచారనేపద్యంలో ఓరుగల్లులోని ఒక్కో నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు ఇంకా ఆపైనే దరఖాస్తు చేసుకోవడంతో కాంగ్రెస్ వడపోత మొదలు పెట్టగా అభ్యర్దుల ప్రకటనఆలస్యం అవుతుండడంతో కాంగ్రెస్ క్యాడర్ తమ నియోజకవర్గానికి ఎవరోస్తారోనని అయోమయంలో పడ్డారు. కమలం పార్టీల్లో సైతం ఆశావాహులు అధికంగా ఉండటంతో కమలం పార్టీ సైతం గెలుపు గుర్రలకే టికెట్లు కేటాయించాలని కసరత్తు చేస్తుంది. కమలం పార్టీ శ్రేణుల్లో సైతం కంగారులో ఉన్నారు. కాగా ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ ముందు వరసలో ఉండగా ద్వీతీయ స్దానంలో కాంగ్రెస్ ఆశావాహులు సైతం తమ తమ నియోజకవర్గల్లో ఆరు గ్యారంటీ కార్డ్‌లతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జిల్లాల్లోని కొన్ని నియోజకవరాల్లో కమలం పార్టీ సైతం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కాగా ప్రధాన చరిత్రాత్మకమైన ఓరుగల్లు నగరంలోని పశ్చిమ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్ది సిట్టింగ్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి నాయిని రాజేందర్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి లు టికెట్ కోసం పోటీ పడుతూ పశ్చిమలో ఎవరికీ వారే ప్రచారాన్ని ప్రారంభించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. పశ్చిమలో బిజెపి టికెట్ కోసం హన్మకొండ జిలా్ల పార్టీ అధ్యక్షురాలు రావుపద్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. ధర్మారావులు పోటీ పడుతుండగా రావుపద్మ, ఏనుగుల రాకేష్‌రెడ్డిలు ప్రచారాన్ని మొదలు పెట్టి పశ్చిమలో కలియ తిరుగుతున్నారు. తూర్పులో మాజీ మంత్రి కొండా సురేఖ తమకే టికెట్ వస్తుందని ప్రచారం ప్రారంభించినప్పటికీ అధిష్టానం సైతం సురేఖకే మొగ్గు చూపుతున్నప్పటికీ అక్కడ ఒక ఎన్ఆర్ఐతో పాటు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మేయర్ ఎర్రబెలి స్వర్ణ సైతం తూర్పు నుండే టికెట్ ఆశిస్తుండడంతో తూర్పు నియోజకవర్గంలో సైతం గందరగోళం నెలకొంది. కమలం పార్టీల్లో సైతం ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు తనయుడు, మరికొందరు టికెట్ ఆశిస్తున్నారు.

# అభివృద్ధి పథంలో ములుగు

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కేంద్రంలో రూ. 180 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణ పనులు, రూ. 2 కోట్ల 36 లక్షల వ్యయంతో 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 21 కోట్ల 27 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని తంగెడి మైదానంలో లబ్దిదారులు గృహలక్ష్మి, దళిత బంధు, జంగాలపల్లి గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ, అంగన్‌వాడీ టీచర్లకు పర్సనల్ కిట్ల పంపిణీ, భారీ వర్షాలకు పల్లెల్లో ఉత్తమ సేవలందించిన 11 మంది వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లా నేడు సిఎం కేసిఆర్ నేతృత్వంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేపడుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసే సమయంలో జడ్పీ చైర్మన్ దివంగత నేత కుసుమ జగదీశ్వర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రాజకీయాలకతీతంగా ములుగును జిల్లాగా ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పాటుతో సమీకృత కలెక్టరేట్ నిర్మాణం, ఎస్పీ భవనం నిర్మాణం, వైద్య కళాశాలను మంజూరు చేశారని, వచ్చే సంవత్సరం నుంచి ములుగు జిల్లాలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ళకు ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్ధిక సహాయం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ఉద్యమ సమయంలో (2002) కేసిఆర్ ములుగు జిల్లా గుర్తూరు తండాకు వచ్చిన సందర్భంగా ఇల్లు కాలిపోయి నష్టపోయిన కీమా నాయక్ బిడ్డ పెళ్లి చేయలేక పోతున్నానని తెలుపగా, కేసిఆర్ తన స్వంత ఖర్చులతో వివాహం జరిపారని మంత్రి తెలిపారు. రాష్ట్రం ఏర పడిన తరువాత ఇప్పటి వరకు 12 లక్షల 71 వేల ఆడపిల్లల పెండ్లి కోసం 11 వేల కోట్ల రూపాయలు వెచ్చించి పెండ్లి కూతురు తల్లి పేరుమీద సిఎం అందజేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు మూడు లక్షల పోడు భూముల పట్టాలు పంపిణీ చేస్తే, నేడు సిఎం కేసిఆర్ నాలుగు లక్షల ఆరువేల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేశారని, ములుగు నియోజకవర్గ పరిధిలో 14 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ, విత్తనాల సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తున్నారని హరీష్ రావు వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో ములుగు ప్రాంతం నిరంతర పోలీసు కాల్పులతో కరువు కాటకాలతో త్రాగునీటి ఇబ్బందులతో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండేదని, సిఎం కేసిఆర్ పటిష్టమైన శాంతి భద్రతలు ఏర్పాటు చేసి అభివృద్ధిపరిచారని మంత్రి హరీష్ రావు తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశారని, ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య 30 శాతం ఉంటే నేడు 76.8 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని అన్నారు. ములుగు జిల్లా ఆసుపత్రిలో 28 మంది డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారని, జిల్లాలో 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 57 పల్లె దవాఖానాలు ఉన్నాయని తెలిపారు. అలాగే సిఎం కేసిఆర్ ఆదేశంతో ఏటూరునాగారం, ములుగు ప్రాంతాలకు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా సేవలందిస్తున్నామని ఆయన వివరించారు. గిరిజనుల దశాబ్దాల కల గూడాలను, తండాలను గ్రామపంచాయతీలుగా సిఎం కేసిఆర్ ఏర్పాటు చేశారని ములుగులో 65 తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. గిరిజనులకు విద్యలో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని ములుగు, భూపాల్‌పల్లి, మహబుబా బాద్ జిల్లాల్లో నేడు వైద్య కళాశాలలను ఏరా ్పటు చేశామని హరీష్ రావు వివరించారు. ములుగు ప్రాంతంలో గృహలక్ష్మి పథకం కింద అదనంగా ఇండ్ల మంజూరు, ఏటూరునాగారంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు కోరగా సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే సీతక్క, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ అంకిత్, శాసన మండలి సభ్యులు తాత మధుసూదన్, బండ ప్రకాశ్, ఎసీ ్ప గౌస్ ఆలం, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, అడిషనల్ కలెక్టర్ డి.ఎస్ వెంకన్న, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ తదతరులు పాల్గొన్నారు.







## గృహలక్ష్మీ లబ్ధిదారులు 432మందికి పత్రాలు

మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని గృహలక్ష్మి పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారులకు 432మందికి గృహలక్ష్మి పత్రాలను గురువారం మండల అధికారులు అందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం గృహలక్ష్మి, పేదవారికి ఇల్లు నిర్మించాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారు. ధరఖాస్తు చేసుకున్న అర్హులకు ఎంపిక చేసిన వారికి ధృవ పత్రాలను అధికారులు అందించారు. మంగపేట మండలంలో 432మందిని ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి, తహశీల్దార్ వీరస్వామి, డిప్యూటీ తహశీల్ధార్ డి.మల్లేశ్వర్‌రావు, ఎంపీడిఓ ఆలేటి సుదర్శన్, ఎంపీఓ మమత, రెవెన్యూ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

## మంగపేట బస్టాండ్ కొరకు 25లక్షలు కెటాయింపు

కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త

మంగపేట మండలంలో బస్టాండ్ కోసం అనేక సంవత్సరాలుగా బస్టాండ్ నిర్మించాలని కోరుతూ అనేక వినతి పత్రాలు ఇచ్చారు అయితే ములుగులో గురువారం మంత్రి హరీష్‌రావును మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, పీఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్ వారి కోరిన వెంటనే రూపాయలు 25లక్షలు బస్టాండ్ నిర్మాణం కొరకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యావతీ రాథోడ్, జెడ్పీ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

మదన పడుతున్న భక్తులు...

ఏది ఏమైనా మళ్లీ నవరాత్రుల వరకు వేచి చూడాల్సిందే...భక్తుడ

ఎస్సై నవీన్‌కుమార్ పర్యవేక్షణలో నిమజ్జన వేడుకలు ప్రశాంతం

ఐనవోలు, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఈ నెల 18 నుండి ప్రారంభమైన గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిభావంతో పూజలు నిర్వహిస్తు నిత్యం అన్నదాన కార్యక్రమాలు పోటాపోటీగా నిర్వహించారు. నవరాత్రుల పూజలో భాగంగా గణనాథుడి మండపాల వద్ద తొమ్మిదిరోజుల పాటు భక్తులు ఎంతో భక్తిభావంతో భజనలు గణపతి కీర్తణలు ఆలపించారు. తెల్లవారు జామునే దైవ సుప్రభాతంతో భక్తులను భక్తిపరవశంలోకి మళ్లించి వారి మనసు ్స దైవ చింతనతో నిమగ్నమై ఉన్న భక్తులను గణనాథుడు తన మండపాలకు రప్పించుకుని తొమ్మిదిరోజుల పాటు వేదపండితుల ద్వారా సంప్రోక్షణలు, అర్చనలు పూజలు జరిపించుకుని ఆ యొక్క శివపార్వతులతనయుడు విగ్నేశ్వరుడు తమ భక్తులకు అపరమైన ఆశీస్సులు అందిస్తూ పూజలు గావించుకున్నారు. నవరాత్రి చివరి రోజున గణనాథుడి స్వహస్తంలో ఉన్న (లడ్డు)లు మండపాల వద్ద వేలం వేయగా భక్తులు వేలం పాటలో పాల్గొని తమ అదృష్టాన్ని పరీక్షింకొనుటకు ఎవరైతే వేలం ఎక్కువ పాడారో ఆ యొక్క భక్తునికే వరసిద్ది వినాయ కుని లడ్డు ప్రసాదం దక్కింది. నాటి నుండి వారి కుటుంబం సంపన్నులుగా ఎదుగుతూ సుఖసంతోషాలతో వెలుగొందుతారని భక్తుల ప్రగాఢ నమ్మకం. కాగా మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన అత్యంత భక్తిశ్రద్దలతో వాడవాడలా పూజలు అందుకున్న గణపయ్యను మండపాల నిర్వాహకులు ఉత్సాహంగా డప్పుచప్పుళ్లు, కోలాటాల నడుమపురవీధుల మీదుగా ఊరేగించారు. ఎస్సై నవీన్‌కుమార్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది పకడ్బంది ఏర్పాట్లు చేశారు. భక్తుల నుండి విముక్తి గావించుకుని మళ్లీ సంవత్సరం వస్తానని సెలవు తీసుకుని గణనాథుడు గంగమ్మ తల్లిఒడిలోకి తిన్నగా జారుకున్నారు. నేటితో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని వీధులన్నీ బోసిపోయినాయి. గణ నాథుడి భక్తులు ఏదో కోల్పోనట్లుగా మదన పడుతున్నారు. ఏది ఏమైనా మళ్లీ సంవత్సరం వరకు భక్తులు గణనాథుడు ప్రత్యేక నవరాత్రుల పూజల కోసం వేచి చూడాల్సిందే భక్తుడ.



# క్రషర్‌లో అనుమానస్పద మృతదేహం

**పావులు కదుపుతున్న క్రషర్ యజమాన్యం**
**వ్యక్తిని దాచడంలో ఆంతర్యం ఏంటి**
**స్థానికంగా వినిపిస్తున్న భిన్నాభిప్రాయాలు**

**వరంగల్ క్రైం, వేలేరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

మండల కేంద్రం పీచర గ్రామంలోని వెంకటశ్రీ స్టోన్ క్రషర్‌లో అనుమానస్పద స్థితిలో మృత దేహం లభ్యం కావడంతో స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. గణేశ్ నవరాత్రుల సంధర్బంగా క్రషర్‌లో నెలకోల్పిన గణపతి నిమజ్జనానికి ఐదుగురు వ్యక్తులు వెల్లినట్లు ఉండగా నిమజ్జనం తర్వాత నలుగురు వ్యక్తులే తిరిగి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో క్రషర్ యజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం నలుగురు వ్యక్తులు నిమజ్జనానికి వెల్లి ముగ్గురు వ్యక్తులు తిరిగి వచ్చినట్లు చెప్పడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రైవేట్ వాహనంలో మృతదేహాన్ని తీసుకువెల్లడంతో మృత్యు ఘటన అనుకోకుండా జరిగిందా లేదా కావాలనే చేసిన హత్యనా అనే అనుమానాలు గ్రామ ప్రజల్లో చర్చనీయాంశం అయ్యింది. విషయం తెలుసుకుని ఘటనా స్థలానకి చేరుకున్న గ్రామ సర్పంచ్ మేక రవిందర్‌ను సైతం క్రషర్‌లోకి అనుమతించక పోవడంతో ప్రజల్లో రేకెత్తిన అనుమానాలు బలపడుతున్నాయని ముమ్మాటికి ఇది హత్యే అయి ఉంటదని ఇంకా ఇలాంటి



ఘటనలు ఎన్ని జరిగి ఉంటాయో అన్న అనుమానాలు వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఈ సంఘటనపై నిగ్గు తేల్చేవరకు మృతుని కుటుంబానికి న్యాయం చేసేవరకు పోరాటం చేస్తానని హెచ్చరించారు. స్థానిక ఎస్సై డి.హరితను వివరణ కోరగా గణపతి నిమజ్జనం కోసం వెళ్లిన ఘటనలో అనుకోకుండా జరిగిందని బంధువులు ఇచ్చిని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఈ సంధర్బంగా తెలిపారు.

# ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు

**వరంగల్ క్రైం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**

ఒడిషా నుండి హైదరాబాద్ కు గంజాయి తరలిస్తున్న దంపతులతో పాటు ఒక మైనర్ బాలుడిని ఇంతేజార్ గంజ్ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి 4లక్షల 70వేల రూపాయల విలువగల సూమారు 24కిలోల గంజాయితో పాటు మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు కు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ, బీహార్ రాష్ట్రం, సరస్బ్రప్రా జిల్లా చెందిన యోగేంద్ర రామ్(30), వేదవతి దేవి (40) కొద్ది కాలంగా సహజీవనం చేస్తూ స్వగ్రామంలో రోజువారి కూలీ పనులు చేసేవారు. నిందితులు మరో మైనర్ బాలుడితో



కలిసి ఒడిషా రాష్ట్రంలోని బరంపుర గ్రామ పరిసరాల్లో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసి అఖిలేష్ సూచనల మేరకు నిందితులు ముగ్గురు రైలులో ప్రయాణికులు వేషంలో ప్రయాణిస్తూ హదరాబాద్ కు చెందిన అరవింద్ గంజాయి విక్రయదారుడికి గంజాయిని గత కొద్ది కాలంగా అందజేసేవారు. ఈ స్మగ్లర్ల ముఠా 24 కేజీల గంజాయి పదకొండు చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బ్యాగుల్లో రహస్యంగా భద్రపర్చుకోని ఒడిషా నుండి హైదరాబాద్ వెళ్ళే రైలులో ప్రయాణించే క్రమంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో దిగి హైదరాబాద్ కు మరో రైలులో వెళ్ళేందుకు, రైల్వే స్టేషన్ ముందుగా అనుమానస్పదంగా తిరుగుతున్నట్లుగా ఇంతేజారన గంజ్ పోలీసులకు సమాచారంతో స్థానిక రైల్వే ప్రోటేక్షన్ పోలీసుల సహకారంతో గంజాయి స్మగ్లర్ల ముఠా పోలీసులు అదుపులోకి తీసుకోని వారి బ్యాగులను తనీఖీ చేయగా బ్యాగుల్లో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితులను అరెస్టు విచారణ నిబిత్తం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ గంజాయి స్మగర్ల పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇంతేజార్ గంజ్ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, ఎస్.ఐ కొమురెల్లితో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.

# అధికార పార్టీ నాయకుల మైండ్ గేమ్‌ను నమ్మరు



**మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రేస్‌పై అసత్య ఆరోపనలు చేస్తున్నారని, వారు ఆడే మైండ్ గేమ్ ఆడుతున్నారని వారి ఆరోపనల్లో పస లేదని కాంగ్రేస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కారుబోతుల నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మంగపేట మండల పరిశీలకులు ఇర్సవడ్ల వెంకన్న హాజరై మాట్లాడుతూ గత రెండు రోజులుగా మంగపేట మండలంలో పాత కాంగ్రేస్, పసుపు కాంగ్రేస్ అని అర్థం లేదని వారు అన్నారు. మండలంలోని కాంగ్రేస్ పార్టీలో గ్రూపులు అనే పదానికి తావు లేదని ములుగులో సీతక్క, కాంగ్రేస్ ఒకే గ్రూపు అన్నారు తామంతా సీతక్క వెంటనే ఉంటామన్నారు. బిఆర్ఎస్ నాయకులు మైండ్ గేమ్ ఆడుతున్నారని తమ పార్టీకి చెందిన ఎవరూ మానాయకులు టచ్‌లో లేరని స్పష్టం చేశారు. కావాలనే కొందరు బీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఇటు వంటి అసత్య తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రేస్ కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని వారు కోరారు. గెలిచేది కాంగ్రేస్ పార్టీయేనని మండలంలో అందరం కలిసి పార్టీకి పని చేస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్, జిల్లా బీసీసెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావు, మైనార్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహాబూబ్‌ఖాన్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీగొండ కాంతారావు, మాజీ మల్లూరు గుడి చైర్మెన్ పూజారి సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా బీసీసెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్‌రెడ్డి, లావుడ్య శ్యాంలాల్, ఆదినారాయణ, హిదయతుల్లా, తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో చేరికలు

**బిఆర్ఎస్‌లో చేరిన బిజేపీ నాయకులు**
**పోదెం క్రిష్ణ ప్రసాద్**

**మంగపేట సెప్టెంబర్28, ప్రభాతవార్త**

ములుగు జిల్లా కేంద్రంలో మంత్రుల సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య శాఖా, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావు, పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో

గురువారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మంగపేట మండలానికి చెందిన



కోమటిపల్లి, తొండ్యాల లక్ష్మీపురం, గ్రామాల నుండి సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిలో ముఖ్యంగా పోదెం క్రిష్ణ ప్రసాద్(రైటైర్డ్ టీడబ్ల్యూటియూ) ఉధ్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజేపీ మోర్చా జిల్లా అధ్యక్షులు జబ్బ సమ్మయ్య, కారుబోతుల ఏకాంబ్రం, బిజేపీ మోర్చా మండల అధ్యక్షులు కల్తీ రామక్రిష్ణ వీరు మంగపేట మండలం ను ండి బిఆర్ఎస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, పీఎసిఎస్ చైర్మెన్ తోట రమేష్, జిల్లా పార్టీ నాయకులు వత్సవాయి శ్రీధర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# నేడు బోటింగ్,ట్రెక్కింగ్ ప్రారంభం



**హన్మకొండ,ప్రభాతవార్త**

ప్రపంచ పర్యాటక దినోత్సవాల సందర్బంగా నేడు కాజీపేట బొడగుట్టలో ట్రెక్కింగ్,భద్రకాళి బండ్ వద్ద బోటింగ్ యూనిట్‌ను టూరిజం మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించనున్నారు.ఉదయం 9గంటలకు కాజీపేట సమీపంలోని బొడగుట్టలో నిపుణుల సమక్షంలో ట్రెక్కింగ్‌ను మంత్రి ప్రారంభిస్తారు.అనంతరం ఉదయం 11గంటలకు భద్రకాళి బండ్ మీద బోటింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, టూరిజం కార్పొరేషన్ యండి మనోహర్‌రావు,చైర్మన్ గెల్లు శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్,ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ బండా ప్రకాష్,ఎంపి దయకర్,హన్మకొండ జిల్లాల కలెక్టర్ సిక్తా పట్నాయక్,మున్సిపల్ కమిషనర్ రీజ్వాన్‌బాషా పాల్గొననున్నట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించాలి

**-అఖిలభారత ప్రజాస్వామిక మహిళా సంఘం**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

ములుగు జిల్లా కేంద్రానికి ఆర్థిక, ఆరోగ్య, శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గురువారం రాక సందర్భంగా అంగన్వాడీల అక్రమ అరెస్టులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, అఖిల భారత ప్రజాస్వామిక మహిళా సంఘం ములుగు జిల్లా ఐద్వా కార్యదర్శి కారం రజిత అన్నారు. గురువారం మండలంఓలని పసర గ్రామంలో జరిగిన అఖిల భారత ప్రజాస్వామిక మహిళా సంఘం మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఐద్వా కార్యదర్శి కారం రజిత హాజరై, మాట్లాడుతూ.. అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని, అనునిత్యం వారు ఎదుర్కొంటున్న ఉద్యోగపరమైన సమస్యలను పరిష్కరించమని, ప్రజాస్వామ్యయుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను మహిళలని కూడా చూడకుండా అర్ధరాత్రి అరెస్టులను ఖండించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగడా వారు తమ జీతాలు పెరగాలని 18 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఇంతవరకు ప్రభుత్వం ఏలాంటి స్పందన లేకుండా మొండి వైఖరి ప్రదర్శించడం తగదన్నారు. భవిష్యత్తులో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు ములుగు జిల్లా ఐద్వా సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశాం అనంతరం అంగన్వాడీలకు మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జిమ్మ జ్యోతి, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, మచ్చ సువర్ణ, పల్లపు సీత, సంకినేనీ రాజేశ్వరి, భత్తుల స్వరూప తదితర మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది జర్నలిజం

**-నాడు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన పత్రికలు -ఉద్యమనేత సిఎం కేసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు అందించిన తరుణం -నైతిక విలువలతో కూడిన సమాజ హితం కోరే మీడియా సంస్థలు సమాజంలో ముందుండాలి -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**గణపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వారధిగా నిలిచే కీలక పాత్ర జర్నలిజంకు ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి గణపురం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గుర్తింపు పొందిన పాత్రికేయులకు అందిస్తున్న ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిజం ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఉద్యమనేత పరిపాలన అధ్యక్షుడు కావడం అన్ని రంగాల ప్రజలను గౌరవిస్తున్నారన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న గుర్తింపు పొందిన పాత్రికేయులకు పట్టాలను అందేలా చూస్తున్నామన్నారు. రానివారు అధైర్యపడొద్దని, ఇంకా రావాల్సిన వారికి కూడా పట్టాలు అందిస్తామని తెలియపరిచారు. సమాజంలో జరుగుతునన పరిణామాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్నారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పాత్రికేయులు ముఖ్య పాత్ర పోషించారని, లాక్‌డౌన్ పరిస్థితుల్లో కూడా కరోన వార్తలను ప్రాణాలను తెలగించి ప్రచారాలు చేసిన జర్నలిస్టులను వారు పొగిడారు. ఈకార్య



క్రమంలో గణపురం తహశీల్దార్ సతీష్ కుమార్, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




## కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**



**పరకాల,ప్రభాతవార్త**

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.పరకాల మండలం నాగారం గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాధించుకున్న తెలంగాణ ఎలా అభివృద్ధి చేయాలో గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగిన సీఎం కేసీఆర్ ప్రజల అవసరాలు బట్టి సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు అన్ని విధాల ఆదుకుంటున్నారని ఆయన అన్నారు.గ్రామాల్లో మౌలిక వసతులకల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి సురక్షితమైన తాగునీరు అందించడం జరిగిందన్నారు.ప్రతి నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.సీఎం కేసీఆర్ వృద్ధాప్యకాసరా పెన్షన్లు,నిరంతరం ఉచిత కరెంట్,ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్,కళ్యాణలక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లిచేసుకుంటున్నారని వివరించారు.గ్రామాల్లో నిర్మించిన వైకుంఠదామాలు,పల్లెప్రకృతి వనాలు,సీసీ రోడ్లు నిర్మాణం,చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేసిందని తెలిపారు.ప్రతి గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందన్నారు.

# ఎమ్మెల్యే గండ్రకి రుణపడి ఉంటాం..

**-సుమారు 100మంది జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే గండ్రకే దక్కింది -జర్నలిస్టుల పదేండ్ల కళ నెరవేర్చిన ఎమ్మెల్యే గండ్ర -జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన సమితి కన్వీనర్ తిక్క ప్రవీణ్ కుమార్**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో వివిధ వార్త పత్రికల్లో మీడియా ఛానెల్స్‌లలో పని చేస్తున్న జర్నలిస్టులంతా ఎల్లప్పుడు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డికి రుణపడి ఉంటామని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన సమితి కన్వీనర్ తిక్క ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంతో పాటు రేగొండ మండలంలో పని చేస్తున్న 50మంది అర్హులైన జర్నలిస్టులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చేతుల మీదుగా ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయడాన్ని సంతోషిస్తూ గురువారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సిఎం కేసిఆర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిల చిత్రపటాలకు జర్నలిస్టులు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఇండ్ల స్థలాల సాధన సమితి కో-కన్వీనర్ కొల్గూరి రంజిత్ కుమారన, మోకిడి చిరంజీవి, కమిటీ సభ్యులు ఎర్రం సతీష్ కుమార్, అల్లం హరి వెంకట నారాయణ, కోంకుల సాంభయ్య, వనం విజయ్ కుమార్, బండారి రాజు, జర్నలిస్టులు బండ మోహన్, మేడన వెంకటస్వామి, బెల్లం తిరుపతి, గొల్లపల్లి నరేందర్, పవన్, మురళీకృష్ణ, వద్లూరి సతీష్ కుమార్, గుర్రం సంపత్ గౌడ్, రాంబాబు, ప్రవీణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి



**పరకాల,ప్రభాతవార్త**

విశ్వనరుడు జాషువా,విప్లవ వీర కిషోరం భగత్‌సింగ్,తెలంగాణ పోరాట యోధుడు మాణిక్యరావుల జయంతి వేడుకలను గురువారం పరకాల పట్టణంలోని అమరదామంలో బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ విశ్వనరుడు జాషువా అని,ఆధునిక తెలంగాణ కవులలో స్థానం పొందిన కవి అని కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని మూఢాచారాలపై తిరగబడిన మహోన్నతుడని రీత్యారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందిన కవి జాషువా అని అన్నారు.తిరుపతి వేంకట కవులచే గండ పెండేరము తొడిగిచి ఉన్న కవితా విశారద కవి కోకిల కవితా జాషువా అని పేర్కొన్నారు.గుణము లేని పాలకుడు కులం గొడుగు పడతాడని మానవత్వం లేని పాలకులు మతాలు రెచ్చ గొడుతున్నారని పనితనం లేని పాలకులు ప్రాంతాల మధ్య చిచ్చు పెడతారని ఎలుగెత్తి చాటిన కవి జాషువా అని పేర్కొన్నారు.చెరసాలలు ఉరికొయ్యలు విప్లవాన్ని ఆపలేవని ఉరికంబం ముద్దాడిన వీర కిషోరం భగత్ సింగ్ అని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి,బిఆర్ఎస్ మార్కరఘుపతిగౌడ్,శనిగరపు నవీన్,యూత్ అధ్యక్షుడు మెలుగూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సింహా గర్జన సభను విజయవంతం చేయాలి



**రాయపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

అక్టోబర్ 1న పరకాలలో నిర్వహించే ముదిరాజ్ సింహా గర్జన సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు,గురువారం మండల కేంద్రంలో మెపా మండల అధ్యక్షుడు సోడెపు శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా కలిగిన ముదిరాజు యువత రిజర్వేషన్లు లేని మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, విద్య,ఉద్యోగం,సాధికారత కోసం మెపా ఏర్పాటు చేశామన్నారు.అనేక సంవత్సరాలుగా ముదిరాజులు అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్నారని అన్నారు.ముదిరాజుల చిరకాల వాంఛ అయిన బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చడంతో పాటు ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పరకాలలో జరిగే హలో ముదిరాజ్ ఛలో పరకాల కార్యక్రమానికి ముదిరాజులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము ప్రభాకర్ ముదిరాజ్, మెపా జిల్లా అధ్యక్షులు కలకొండ అభినాష్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు పిట్టల రాజు, కీసర సాంబరాజు, చెవ్వ సతీష్, రాష్ట్ర నాయకులు కొత్తగట్టు కృష్ణస్వామి, ఎల్ నీరాటి రాజు, బిస రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు లేని ప్రజా ఆశీర్వాదం..!

**-ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై ఆరోపణలపై ఖండన**

**-రెచ్చగొట్టే మాట్లాడిన ఒరిగేదేమి లేదు..**

**-సంక్షేమ పథకాలథో ఓట్లు అడుక్కుంటే భేవార్స్‌నే**

**-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య**

**కాటారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

ప్రజలు లేకుండా ప్రజా ఆశీర్వాద యాత్ర చేసిన పుట్ట మధు అధికార దాహంతో శ్రీధర్‌బాబుపై అసత్య ఆరోపణలు చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి శ్రీధర్‌బాబు తీర్పును ఇవ్వాల్సిన పుట్ట మధు వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సమ్మయ్యతో పాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంగోత్ సుగుణ, మహేశ్వరి, చీమల సందీప్, దేవేందర్ రెడ్డి, రవీందర్ రావు, రఘురాం నాయక్, అంగజాల అశోక్ కుమార్, ఒంగింగ్, మేడిపల్లి కిరణ్, తిరుపతి రెడ్డి, జాగిరి రాజబాబు,, కొట్టె ప్రభాకర్, మంత్రి నరేష్, కాసగోని శశి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ ఆట పాటలతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

**హన్మకొండ,ప్రభాతవార్త**

తెలంగాణ మదా ్యహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వంట కార్మికులు తమ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కారం చేయాలనివినూత్న నిరసనలో భాగంగా బతుకమ్మ ఆటల పాటలతో నిరసన తెలిపారు.హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర ్యంలో 9వ రోజు సమ్మెలో వంట కార్మికులు ఈ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రూ.3వేల రూపాయలు జూలై నుండి అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటన చేసినా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదని అప్పుల పాలై వంట చేసూ ్త నానా ఇబ్బందులు పాలవుతున్నామని తెలిపారు.సమ్మె తొమ్మిది రోజుల పాటు కొనసాగుతున్నా రాష్ట్రం ప్రభుత్వం మమ్ములను పట్టించుకోవడంలో తీవ్రంగా నిర్లక్షం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ధర్మల రామూ ్మర్తి ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సమస్యల పరిష్కారం



చేయాలని,పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తమ గోడు పట్టించుకుని సమ్మెను విరమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ధర్మల రామ్మూర్తి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మికులు గడ్డం లలిత,విజయ, కవిత,రమా, జనగాని లక్ష్మి,ఐలయ్య, పద్మ, ఐలమ్మ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల,ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ ్యం సాధ్యమవుతుందని జాతిపిత మహాత్మ ్మ గాంధీ కన్న కలలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నా రని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల మండలం వెంకటాపూర్, నాగారం గ్రామాలలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర వికలాంగుల సంస్థచైర్మన్ వాసుదేవరెడ్డి రూ.2కోట్ల 24లక్షలతో వెంకటాపూర్ నుండి లక్ష్మీపురం వరకు రూ.1కోటి 80లక్షలతో నాగారం నుండి



మల్లక్కపేట,రూ.1కోటి 40లక్షలతో నాగారం నుండి పైడిపల్లి వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతరాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు.అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.మారుమూల గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని, తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.పరకాల నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు.ప్రణాళిక బద్ధంగా సీసీ రోడ్లు రహదారులు మంజూరు చేసి వాటిని పూర్తి చేసేలా చూస్తా మన్నారు.కార ్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు,కమిటీ సభ్యులు,రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూ మొదటిగేటు వద్ద కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన




**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యుల రైజ్ చేయాలని నాల్గవరోజు గురువారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విధులను బహిష్కరించి యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని నిరసన వ్యక్తంచేయడం జరిగింది. యూనివర్శిటీ పరిపాలన భవనం నుంచి యూనివర్శిటి మొదటి గేటు వద్దకు వెళ్లి ధర్నాచేశారు. ఈ ధర్నానుద్దేశించి తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని గత 147రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సి న పరిస్థితి ఏర్పడిందని, గతంలో అనేకసార్లు యూనివర్శిటీ అధికారులను, ప్రభుత్వ అధికారులను, విద్యాశాఖ మంత్రులను, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్‌ను కలవడం జరిగిందని, అయినా నేటివరకు కూడా సమస్య పరిష్కారం కాకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలలోపనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 1445మందిని అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా అగ్రికల్చర్ యూనివర్శిటీ అధ్యాపకులు నాగిరెడ్డి, కేయూ అధ్యాపకులు హరికుమార్, ఆదిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జరుపుల చందులాల్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సంగీత్‌కుమార్, డాక్టర్ జి.రమేష్, డాక్టర్ రఘువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వందనశ్రీ, కల్పన, శ్రీలత, స్వప్న, మంజుల, రాజశ్రీ, రాజేష్‌రెడ్డి, రమేష్, అమరేందర్‌రెడ్డి, శివప్రసాద్, వైసీ, రాజన్‌బాబు, కుమార్, డాక్టర్ గడ్డం కృష్ణ,డా.బ్రహ్మయ్య, వాణిశ్రీ, కిషన్, సాహితి, సలోని, నీలిమ, కవిత,భాగ్యలక్ష్మి, చంద్రశేఖర్,రుమానా, ప్రియాంక తరుణ్, కిరణ్,నాగయ్య నరసింహులు, రమేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకంతో విస్తృత ఉపాధి

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :**



పర్యాటకంతో విస్తృత ఉపాధి అని కేయూ చరిత్ర టూరిజం విభాగంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్బంగా విభాగ ఆచార్యులు ఆచార్య ఎన్.కనకరత్నం అన్నారు. విభాగంలోనిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కొన్ని దేశాల ముఖ్య ఆదాయ వనరు టూరిజం అన్నారు. జాతీయ ఆదాయంలో పెట్టుబడులలో టూరిజం ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో విభాగ బోధనా సిబ్బంది డాక్టర్ రాజ్‌కుమార్, చిలువేరు, డా.ఎంబ్రహ్మయ్య, డా.కెవిఎస్ నరేందర్, డా.ఎం.కె.సుమంత్, డా.కె.నాగేశ్వర్‌రావు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఈగ మల్లేశం

**హన ్మకొండ,ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్‌ను బిజెపి రాష్ట్ర నాయకులు,అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు పద్మశాలి నాయకుడు ఈగ మల్లేశం త్వరలో తన అనుచరులతో కలిసి బిఆర ఎస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల 6వ తేదీన మంత్రి కేటీఆర్ హన్మకొండ పర్యటన నేపద్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్దాపన ప్రారంభోత్సవాలకు మంత్రిని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్,వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లు ఆహ్వానించారు.ఈ సందర్బంగా ఈగ మల్లేశంను మంత్రి అభినందించి పార్టీకి పార్టీకీవినయ విధేయతతో పని చేయాలని పార్టీలో కష్టపడ్డ వారికి సముచిత స్దానం ఉంటుందని తెలిపారు.

# ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం చెల్లించాలి

**సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కాసు మాధవి**

**హన్మకొండ,ప్రభాతవార్త**

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హన్మకొండ జిల్లా ఆశా కార్యకర్తలనిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.ఆశా వర్కర్స్ ఫిక్స్ వేతనం 18వేల రూపాయలు ఇవ్వాలని,పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యంకల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.




# ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల మంత్రి ఎర్రబెల్లి సంతాపం

**హన్మకొండ,ప్రభాతవార్త**

హరిత విప్లవ పితామహుడు,ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త,ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు మహిళా రైతుల సాధికారతకు ఆద్యుడు అధిక దిగుబడులు ఇచ్చే అనేకవరి వంగడాలను కనుగొన్న రైతు బాంధవుడు ఎంఎస్ స్వామినాథన్ మరణం పట్ల రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రిఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.దేశంలో పంటల సమృద్ధి,ఆహార అభివృద్ధి భద్రత,మహిళ రైతుల స్వయం సమృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.ఆయన మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటు,జీవితాంతం వ్యవసాయ అభివృద్ధి గురించే ఆలోచించిన ఆయన సేవలు అనితర సాధ్యం.ఆయనభవిష్యత్తు తరాలకు స్ఫూర్తి ఆయన అనేక సూచనలను సీఎం కేసీఆర్ పాటిస్తూ రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని సుసంపన్నం చేశారు.ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నానని మంత్రి తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ నాయకులు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి**



**రాయపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెడుపాక సుమన్, ప్రభాకర్, చిన్న సోమయ్య, సంపత్, సోమిరెడ్డి, యాకయ్యలు గురువారం హనుమకొండలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి మంత్రి ఎర్రబెల్లి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేడుపాక కుమార్, టిఆర్ఎస్ నాయకులు నగపురి సోమన్న, భూక్యా జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లెడ గ్రామంలో గృహలక్ష్మి లబ్దిదారులకు భూమి పూజ

**పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

కల్లెడ గ్రామంలో వర్ధన్నపేట శాసన సభ్యులు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరూరి రమేష్ ఆదేశానుసారం గురువారం లబ్ధిదారులకు మంచి ముహూర్తం కావడంతో గ్రామంలోని గృహలక్ష్మి పథకం 16 మంది లబ్ధిదారులకు ముగ్గులు పోసి మరియు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సంపెల్లి శోభ పరమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ చేనూరి సోమయ్య, చిరుత విజయ్, గ్రామంలోని గృహలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, మోడీ ఫాసిస్టు విధానాలు విడనాడాలని మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట పట్టణంలో మంద మల్లయ్య అధ్యక్షతన జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా మొడెం మల్లేశం పాల్గొని మాట్లాడుతూ అతి కొద్ది మంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతం అయిందని, దీనితో ఆర్థిక అసమానతలు పెరిగి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలకు వత్తాసు పలుకుతూ దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను వారికి ధారదత్తం చేస్తున్నారని విమర్శించారు. మోడీ సర్కార్ సహకారంతో ఆదాని చట్టాలను ఉల్లంఘించి రకరకాల దందాలను కొనసాగించి, వేల కోట్ల ఆస్తులు కూడగట్టుకున్నడని వివరించారు. మోడీ బడ్జెట్‌లో సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపులు కోత విధించాలని దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ అక్టోబర్ 31 నవంబర్ 1వ తేదీలలో వరంగల్లులో జరుగు అఖిల భాతర కార్మిక సంఘాల సమాఖ్య న్యూ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని కోరనైనది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎద్దు రాములు, ఈశ్వరయ్య, యాదండ్ల రవి, భూసాని మల్లయ్య, శంక యేష్పత్తి, వావిళ్ళ రాజు, నల్ల సతీష్, కొక్కరకొండ కుమార్, నక్క అశోక్, జెట్టి రాజు, ఆబోతు మధు, సర్దార్ రాజు, కీసరి రాజు, కొలువుల సంపత్, ఎస్కె మల్సూర్, కత్తి అశోక్, కొలిపాక రవి, భూసాని రమేష్, గుగులోతు చంద్రు, నాంచారి మల్లయ్య, గాదం రాజశేఖర్, వడ్చర్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



**నర్సంపేట, సెప్టెంబర్ 28**
మిలాద్-ఉన్-నబీ పండుగను నర్సంపేట ముస్లిం ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మొదటగా జూలూస్(ర్యాలీ) నర్సంపేటలోని మల్లంపల్లి రోడ్డులో గల దర్గా ప్రాంగణం నుండి ఉదయం 9:30కి ప్రారంభించారు. అంగడీ సెంటర్ ద్వారా వరంగల్ క్రాస్ రోడ్డు వద్దకు వెళ్లి తిరిగి జామే మజీద్ 11:30 నిమిషాలకు జూలూస్ కార్యక్రమం ముగిసింది. ఈ జూలూరు కార్యక్రమంలో చిన్నపిల్లలు, పెద్దలు చేతులలో జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. జూలూస్ కార్యక్రమంలో అరటి పండ్లను, పానీయాలను పంచిపెట్టడం జరిగింది. మధ్యాహ్నం 10 గంటల నుండి 1 గంటల వరకు భయాన్ కార్యక్రమం జమే మజీద్ నర్సంపేటలో నిర్వహించారు. మధ్యాహ్నం 1:45 నిమిషాలకు (జోహర్ నమాజ్ తర్వాత) జామే మజీద్‌లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఇస్లాం ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి యొక్క జన్మదినం సందర్భంగా ఈ యొక్క మిలాద్ నబి వేడుకలు జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త ఆచరించిన మార్గం శాంతి, కరుణ, దయ, జాలి, సోదర భావం పాటించాలని మత పెద్దలు భోదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేటలోని మిలాద్ కమిటీ నర్సంపేట, అల్ మదీనా యూత్ కమిటీ నర్సంపేట, గౌసె పాక్ చిల్లా షరీఫ్ కమిటీ నర్సంపేట్, ఫసివుద్దీన్ బాబా దర్గా కమిటీ నర్సంపేట్, దాజ్ కురిషదియ మజీద్ యూత్ కమిటీ నర్సంపేట్, మదర్సా రాయ్యానులుం, యొక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖలీల్, హఫీజ్, షరీఫ్, రషీద్, యాకుబ్, జలీల్, జాహిద్, షాహిద్ రజా, రయాన్ రజ, బాబా, అంకుష్, అఖిల్, మున్ను, వజ్జు, ఆఫ్రోజ్, ఇమ్రాన్, రియాజ్, గౌస్, తాజ్, షఫీ, గులాబ్, వజీర్, సర్ధార్ మిరయు ముస్లిం మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ పక్షపాతి కేసీఆర్

**-ఆర్‌పిలకు వేతనాలు పెంపు**



**నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
మున్సిపల్ పరిధిలో మెప్మాలో పనిచేస్తున్న ఆర్‌పి(రిసోర్స్ పర్సన్)లకు 6 వేల రూపాయల వేతనంపై 2 వేలు పెంచుతూ నెలకు 8 వేల రూపాయల వేతనం ఇస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం జీవో 756 ఇవ్వడంపై హర్షిస్తూ మున్సిపల్ మెప్మా కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినీ కిషన్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆర్‌పిల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, డివిజన్ అధ్యక్షురాలు బొంకూరి హైమావతి, నాయకులు శ్రీదేవి, స్రవంతి, రాణి, అనిత, శ్రీలత, సరోజన, పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకై మంత్రికి వినతి



**నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
సిపిఎస్‌ను రద్దు కోరుతూ సత్యవతి రాథోడ్‌కి మెమోరండం ఇవ్వడం జరిగింది. రాబోయే కేబినెట్ సమావేశంలో సిపిఎస్ రద్దు కొరకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు రవిచంద్ర, నర్సంపేట బాధ్యులు శ్యాంప్రసాద్, మల్లయ్య, నాంపెల్లి రాజశేఖర్, మహబూబాబాద్ సిపిఎస్ బాధ్యులు మనుగోండ రమేష్, నీలం రమేష్, రాజు, స్వామి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, వీరన్న, రాజేందర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ ఇన్చార్జిల నియామకం




**ఖానాపురం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
ఏఐసీసీ సభ్యులు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశం మేరకు క్లస్టర్ ఇన్చార్జిల నియమం కొరకు మండల కమిటీ సమావేశం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో మండల కమిటీ బాధ్యతలు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎంపిటిసి, సర్పంచులు, వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్చార్జిల నియామకం జరిగింది. క్లస్టర్ ఇంచార్జిలు పొడుపుగంటి మధు, కోడితి మాటు తండా, భద్రుతండా, మర్నాగి బోడు తండా, మంగళారపేట, గోన రవీందర్, గొల్లగూడెం తండా, బోటు మీద తండా, నాజి తండా ఎంపిటిసి ఫుల్‌సింగ్, చేపచ్చేట్టు తండా, రేవతండా, కోటిపల్లి తండా, ఎలగందుల రాజు, రాగంపేట్, కొత్తూరు రంగాపురం, పులి వెంకన్న ఖానాపూర్ బిక్కి మురళీ ధర్మరావుపేట శాఖమూరి హరిబాబు, బుధరావుపేట్ గట్టి సారంగపాణి, చిలకమ్మా తండా, పరిశతండా, తబరిపేట్, కీరియా తండా, గుగులోతు జగన్ చిలకమ్మ నగర్ ఎడ్ల జగన్మోహన్ రెడ్డి అశోక్ నగర్ అయోధ్య నగర్ వల్ల శ్రీను మనుబోతుల గడ్డ బండమీది మామిడి తండ నియామకం జరిగింది.

## ఖాదర్‌పేటలో యువసేన యూత్ కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నల్ల గణేష్ ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అరిగెల ప్రవీణ్ పటేల్, ఉపాధ్యక్షులు పెంతల ప్రవీణ్, కోశాధికారి పెంతల రంజిత్, సలహాదారులు రాజేష్, సురేష్, సభ్యులు ప్రశాంత్, రాజశేఖర్, వెంకటేష్, రఘువరణ్, సందీప్, అఖిల్, శ్రావణ్‌లు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ యూత్ సభ్యులంతా ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలన్నారు. పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు.








## మంత్రి సభకు తరలిన బిఆర్‌ఎస్ శ్రేణులు




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
రాష్ట్రమంత్రి బహిరంగ సభకు మండలం నుండి టిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. నర్సంపేట నియోజకవర్గం మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి రాష్ట్ర మంత్రులు హరీష్ రావు, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్లు విచ్చేసి భూమి పూజ చేశారు. అనంతరం నర్సంపేట మార్కెట్‌లో సభ ఏర్పాటు చేశారు. ఇందుకుగాను మండలం లోని వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. మండల కేంద్రంలో ఆ పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి జెండా ఊపగా వారంతా వాహనాలలో నినాదాలు చేసుకుంటూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి , జిల్లా కో ఆప్షన్ సభ్యులు మాజీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, రామ్ రెడ్డి, జక్కా అశోక్, కుండే మల్లయ్య, శ్రీధర్ రెడ్డి, బండి ఉపేందర్, కందగట్ల సాంబయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతి హక్కుల సాధనకై జరిగే ర్యాలీని జయప్రదం చేయాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) ఆధ్వర్యంలో అక్టోబర్ 1 ఆదివారం పరకాల పట్టణం కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ సంహాగర్జన చైతన్య ర్యాలీ సభను విజయవంతం చేయాలని కోరుతూ మెపా జిల్లా నాయకులు గురువారం గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు. మండలంలోని రేలకుంట, ముచ్చయింపుల, రంగాపురం, ధర్మరావుపల్లి, దస్తగిరి పల్లె, బొల్లోనిపల్లి, శనిగరం, రాంపూర్, నల్లబెల్లి, గోవిందాపురం, కొండయిలుపల్లె, రుద్రగూడెం, మేడిపల్లి గ్రామాలతో పాటు గ్రామాల్లో ఆయా గ్రామాల కుల పెద్ద మనుషులు, మత్స పారిశ్రమిక సంఘం అధ్యక్షులతో కలిసి మెపా డివిజన్ అధ్యక్షుడు గోనెల భిక్షపతి, మెపా రాష్ట్ర కార్యదర్శి బైరబోయిన ఐలేష్ ముదిరాజ్, జిల్లా ప్రదాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు పులి సదానందం, పిట్టల రాజు, కీసరి సాంబరాజు, మెపా మండల అధ్యక్షులు రావుల కోటి, ప్రదాన కార్యదర్శి మేకల మోహన్‌లు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ముదిరాజులు జనాబాలో అధిక సంఖ్యలో ఉన్న రాజకీయంగా ఎదగలేకపోతున్నారని, ముదిరాజుల జాతి హక్కుల సాధనకై పరకాల పట్టణంలోని 1వ తేదీన జరిగే సంహాగర్జన సభకు అధిక సంఖ్యలో హాజరై ముదిరాజుల సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కులపెద్దలు, మత్స పారిశ్రమిక సంఘం అధ్యక్షులు తాడేబోయిన స్వామినాథం, ఎద్దు లింగయ్య, బయ్య సతీష్, ఈర్ల రవీందర్, సిద్దం సంతోష్, రెడ్డబోయిన పవన్, బోల్ల రవి, పప్పు రాజన్న, ఒరుగంటి వేణుకుమార్ పాల్గొన్నారు.

## అమీనాబాద్‌లో గణపతి లడ్డుకు లక్కీడ్రా



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బుధవారం రాత్రి గణపతి లడ్డుకు లక్కీ డ్రా నిర్వహించారు. గ్రామంలో నవ భారత్ యూత్ ఆధ్వర్యం లో బొజ్జ గణ పయ్య వేడుకలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నిమజ్జనం రోజున వినాయక లడ్డు డ్రాలో గ్రామానికి చెందిన ముస్కు ఐలయ్య గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పిటిసి పత్తి నాయక్, ఎస్‌ఐ తోట మహేందర్ పాల్గొన్నారు. అనంతరం లక్కీ డ్రాలో గెలుపొందిన లడ్డు టోకెన్ అందించారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అమ్మ సుమలత రాజేష్, యూత్ బాధ్యులు పల్ల కొండ తిరుపతి, అమ్మ రవి, మరాఠీ రవి, ఎర్ర రాజిరెడ్డి, మల్లాడి వీరారెడ్డి, నాంపల్లి రాజు, మేడి రమేష్, అమ్మ మహేందర్ పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కారెక్కిన పొదెం క్రిష్ణ ప్రసాద్ పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి హరీష్ రావు

**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొదెం క్రిష్ణ ప్రసాద్ అనుకున్నట్లుగానే బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు ఆయన వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరారు. ములుగు జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ మాలోతు కవితలు హాజరుకాగా, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిల ఆధ్వర్యంలో ఆయన తన అనుచరులు బిజెపి పార్టీకి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు కావేరి సంతోష్, మంగపేట మండల బిజెపి నాయకులు కల్తీ రామకృష్ణ, గిరిజన మోర్చ జిల్లా నాయకులు జబ్బ సమ్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారుపోతుల ఏకాంబరంతో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భ ఆయనకు మంత్రి హరీష్ రావు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవకోసం ఉద్యోగాన్ని త్యాగం చేసి ముందస్తుగా పదవీ విరమణ చేయడం అభినందనీయమని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపుకు కృషిచేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అధికారంలో వచ్చి కేసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన అన్నారు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో పార్టీలోకి వచ్చిన కృష్ణ ప్రసాద్‌కు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పించి



గౌరవిస్తామని, ఆయన సేవలను వినియోగించుకుంటామని హరీష్ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొదెం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి బంగారు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేస్తున్న కేసిఆర్ పథకాలు, పాలన విధానం తనకు నచ్చి పార్టీలో చేరుతున్నానని కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## సంక్షేమం అంటే ఒక్క కుటుంబం బాగుపడటం కాదు

ములుగు ఎమ్మెల్యే సీతక్క

**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** సంక్షేమం అంటే ఒక్క కుటుంబం బాగుపడటం కాదని, ప్రతి పేదవారి నైతిక అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు, రామచంద్రాపూర్ గ్రామంలో 33/11 కేవి సబ్ స్టేషన్ పనులకు మంత్రి హరీష్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితమే మల్లంపల్లి మండలం సాధించుకున్నామని అన్నారు. 2005 అటవీ హక్కు చట్టం ప్రకారం గిరిజనులకు గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం కొంత మందికే పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారని ఆమె తెలిపారు.



ములుగు ప్రాంతం నుండి నీళ్లు, ఇసుక తరలించి మనకు మాత్రం నీళ్ల ఇవ్వడంలేదని, దళిత బంధు, గృహలక్ష్మీ, ఎంపికలో అవకతవకలు జరిగాయని సీతక్క అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు ప్రాంతంలో అనేక మంది ఇల్లు కోల్పోయి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేసిఆర్‌కు నిజంగా ములుగు ప్రజలపై ప్రేమ ఉంటే ప్రతి దళితులకు దళిత బంధు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. విభజన చట్టం ప్రకారం ములుగులో గిరిజన యునివర్సిటీ కేటాయించి పదేళ్ళ గడిచిన ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదని ఆమె అన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆమె తెలిపారు. మంత్రి హరీశ్ రావుకు తమ సమస్యలపై వినతి పత్రం ఇద్దామనుకున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని సీతక్క అన్నారు. సమస్యను తెలిపేందుకు వచ్చిన ఏటూరునాగారం మండలం దొడ్ల గ్రామ ప్రజలను పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమని తెలిపారు. అలాగే కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా సీతక్క పరామర్శించారు.

## జీఓఎంఎస్ నెం:3ని చట్టం చేయాలని బైకుర్యాలి



**వాజేడు ప్రభాతవార్త:** వాజేడు మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ పిలుపు మేరకు గురువారం ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందరన:oగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య మాట్లాడుతూ.. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు హక్కులు, చట్టాలు ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమను చూపుతున్నాయని అన్నారు. ఆదివాసీ హక్కులకు, చట్టాలకు భంగం కలిగిస్తే సహించేది లేదని, ఏజెన్సీ ప్రాంత ఐటీడీఏల ద్వారా ప్రత్యేక డీఎస్సీని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జీఓఎంఎస్ నెం3ని చట్టం చేయాలని డిమాండ్‌తో వచ్చే నెల 3వ తేదీన తలపెట్టిన బైకు ర్యాలీని విజయవంతం చేయడానికి ఆదివాసీ నిరుద్యోగ యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ వాజేడు మండల అధ్యక్షులు లొడిగ నర్సింహారావు, మండల కోశాధికారి పెండకట్ల రమేష్‌బాబు, కుర్సం సుధాకర్, లొడిగ నర్సింహారావు, లక్ష్మణ్, మండవ పురుషోత్తం, గొడ్డె జనర్ధన్, యర్రం హరినాదం, వాసం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**తాడ్వాయి ప్రభాతవార్త:** తాడ్వాయి గ్రామపంచాయతీ తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు బంగారు సాంబయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకురాలు గట్టు జయలక్ష్మి, గట్టు వినోద్ కుమార్, కోట స్వరూప మాదరి, విజయ మాదరి, వెంకటమ్మ, గట్టు రమాదేవి, గంగాదారి దేవి, గంగాధరి రాజమ్మ, చౌగాని వినోద, వంకాయల ఎల్లయ్య మరో 50 మందిని తాడ్వాయి మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య బీఆర్ఎస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చల్లా రజినీకాంత్ రెడ్డి, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, మాజీ అధ్యక్షులు బండారి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంగపేట బస్టాండ్ కోసం రూ.25లక్షలు మంజూరు

**మంగపేట రూరల్, ప్రభాతవార్త :** మంగపేట బస్టాండ్ కోసం మంత్రి హరీష్‌రావును బస్టాండ్ కోసం మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్‌వర్మల కోరిక మేరకు రూ.25లక్షలు మంజూరు చేయడం జరిగింది. నూతన బస్టాండ్ నిర్మాణం నిధులు మంజూరు చేసినందుకు మంత్రి



హరీష్‌రావుకు, ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, సత్యవతిరాథోడ్, జడ్పీచైర్మన్, ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబుకు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

### గులాబి కండువా కప్పి ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు



**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన శెట్టి రజనీకర్, మిలూ 2రి రాజయ్య, పాపయ్య పల్లె గ్రామానికి చెందిన యూత్ నాయకులు నాలుక రవిలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు సమక్షంలో గురువారం చేరారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి లక్ష్మణ్ రావు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, నాయకులు డిసిసిబి డైరెక్టర్ మాద్దుల రమేష్, నాయకులు నర్ర భద్రయ్య, సూత్రపు కరుణాకర్, కామా అశోక్, పాపయ్యపల్లె ఉపసర్పంచ్ జానపట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయ నాయకులను అడ్డగించిన పోలీసులు

### ఇంత నిర్బంధం అవసరమా ?

### జాయింట్ కన్వీనర్ ఏళ్ల మధుసూదన్

### కో కన్వీనర్‌లు మహ్మద్ సర్వర్ అహ్మద్ గుల్లగట్టు సంజీవ, జనగాం బాబురావు



**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తమ న్యాయపరమైన హక్కుల పరిష్కారానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం మంత్రి హరీష్ రావుకు ఇచ్చేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు రాగా పోలీసులు వారిని అడ్డగించి లాక్కెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ జాయింట్ కన్వీనర్ ఏళ్ల మధుసూదన్, కో కన్వీనర్‌లు జనగాం బాబురావు, ఎమ్మీ. సర్వర్ అహ్మద్, గుల్లగట్టు సంజీవ, మక్బూల్ పాషా, అన్నవరం రవికాంత్‌లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు శాంతియుతంగా వినతి పత్రం ఇచ్చేందుకు వెళుతున్న తమను అడ్డగించి, లాక్కెళ్లారని వారు తెలిపారు. ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, రాష్ట్రంలో 1 జూలై 2003 నుండి అమలయ్యే విధంగా నూతన పే రివిజన్ కమిటీని ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాధారణ బదిలీలు చేపట్టాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల జీత భత్యాలు ప్రతి నెల ఒకటవ తేదీన చెల్లించాలని వారన్నారు.

## వంట కార్మికులను అరెస్టు చేయడం అన్యాయం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్

**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తమ హక్కుల కోసం తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వంట కార్మికులు జిల్లాకు వచ్చిన మంత్రి హరీష్ రావును కలిసి వినతి పత్రం అందజేసేందుకు సిద్ధం అవుతుండగా పోలీసులు అరెస్టు చేశారని ఇది ఎంత వరకు సమంజసమని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. వెయ్యి రూపాయల వేతనం పెంచమని అడిగితే పట్టించుకోని ప్రభుత్వం మంత్రిని కలిసేందుకు కూడా ఒప్పుకోక పోలీసుల చేత అరెస్టు చేయించిందని ఆయన తెలిపారు. వినతి పత్రాన్ని పోలీసులైన మంత్రికి అందజేయాలని కోరిన స్పందించలేదని ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో నాయకులు ముత్యాల రాజు, గున్నాల రాజకుమారి, భాగ్యలక్ష్మి, రాధ, బుల్లెమ్మ, రవీంద్ర, శోభారాణి, రజిత, భద్రయ్య లలిత, కమల ఉన్నారు.

# దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచిన తెలంగాణ



వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

మరిపెడ, సెప్టెంబర్28, ప్రభాతవార్త

భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో రూ.36కోట్లతో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, వివిధ అభివృద్ది పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సబ్బండవర్గాల ప్రజల సంక్షేమం కొరకు సిఎం కేసిఆర్ అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వాన్ని పట్టించుకున్న పాపానపోలేదన్నారు. కేంద్రప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపుతూ ఆంధ్రకు ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఆంధ్రాకు 8కేంద్రీయ విశ్వ విద్యాలయాలు మంజూరు చేసినప్పుడు తెలంగాణకు ఏ ఒక్కటైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. మూడవసారి సిఎం కేసిఆర్ గద్దెనెక్కించేందుకు కార్యకర్తలు యుద్ధ సైనికుల్లా పనిచేసి స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను అధికమెజార్టీతో గెలిపించాలన్నారు. వారి స్థాయిని ఈసారి పెంచుతామన్నారు. నూతన మున్సిపాలిటీలకు వలస వచ్చిపోయే పార్టీ నేతల మాటలు వినవద్దని కోరారు. ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులపై 40చెక్‌డ్యాంలు కట్టించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది కాదా అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యేలు బానోత్ శంకర్‌నాయక్, బానోత్ హరిప్రియ, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఆరోగ్యశ్రీ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు, నియోజకవర్గంలోని జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్‌లు, సొసైటి చైర్మన్‌లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లకోసం రాలే

## కష్టాలు.. చెప్పుకోవడానికి వచ్చా...

సేవ చేస్తుంటే సమాజానికి దూరం చేయాలని చూస్తాండ్లు

15ఏండ్లుగా నాకుటుంబాన్ని బదనాం చేస్తున్నారు

కనికరం లేని కాంగ్రెసోళ్లు మన కష్టాలను చూడలేదు

దళారుల కోసమే కాంగ్రెసోళ్లు ధరణిని వద్దంటాండ్లు

ప్రజా ఆశీర్వాద యాత్రలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మహాముత్తారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ఎన్నికల కోసమో ఓట్ల కోసమో మీవద్దకు రాలేదని..తల్లిదండ్రులు, అక్కా, చెల్లెలు, అన్నదమ్ములుగా మమ్మల్ని భావించి కష్టాలు చెప్పుకోవడానికే వచ్చానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా గురువారం మహాముత్తారం మండలం యామన్‌పల్లిలో బుధవారం రాత్రి బస చేసిన ఆయన గురువారం పాదయాత్రను కొనసాగించారు. మహాముత్తారం మండలకేంద్రంతో పాటు కోనంపేట, మీనాజీపేట, నర్సింగాపూర్, బోర్లగూడెం మీదుగా కొనసాగింది. ఈసందర్భంగా మహాముత్తారం మండలకేంద్రంలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈప్రాంతంలోని పేదలకు సేవ చేస్తుంటే అనేక కుట్రలు, కుతంత్రాలు పన్ని సమాజానికి దూరం చేయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెసోళ్ల అబద్దపు మాటలు నమ్మి ఒక్కసారి దూరం చేసుకున్నారని, ఐదేండ్ల పాటు అభివృద్ధికి దూరమయ్యామని ఆయన వాపోయారు. 15ఏండ్ల క్రితం ఒకకడిగా బయటకు వచ్చి సమాజానికి సేవ చేస్తుంటే తనను తన కుటుంబాన్ని ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ తనపై అబండాలు మోపుతున్నారని అన్నారు. కానీ తాను ఓడిపోయినా ఈప్రాంత ప్రజలను మర్చి పోలేదని, వారి కష్టాలు, కన్నీళ్ల తుడుస్తునే ఉన్నానని అన్నారు. అనేక ఏండ్లు ఈప్రాంతాన్ని పరిపాలన చేసిన ఎమ్మెల్యే కుటుంబం ఏనాడైనా మండల అభివృద్ధికి ఆలోచన చేసిందా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాలు మండలకేంద్రాల్లో లేక కాటారం వరకు వెళ్లి వస్తూ అనేక ఇబ్బందులు పడ్డా కనికరం చూపలేదన్నారు. ప్రభుత్వ పరంగా తన పరంగా ఈప్రాంత ప్రజలకు అవసరమైన సేవలు అందిస్తానని, రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు, గృహలక్ష్మీ, బీసీ బంధు పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహమేత్తారం మండలకేంద్రంలో రూ.25లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తానని, డబుల్ రోడ్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకుల తరహాలో అబద్దాలు చెప్పనని, చేసే పనులను మాత్రమే చెప్తానని, చెప్పిన పనులను తప్పకుండా చేస్తానని, చెప్పిన పనులను తప్పకుండా చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. మీకోసం మీ సంక్షేమం పరితపించే తనను కాపాడుకుంటారో ఖతం చేసుకుంటారో మీ చేతుల్లోనే ఉందని ఆయన బావోద్వేగంతో అన్నారు ఈకార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి కెటీఆర్ ఉన్నది భారతదేశంలోనే

పాకిస్థాన్‌లో ఉన్నట్టు మాట్లాడడం సరైన పద్దతి కాదు

చంద్రబాబు జాతీయ నాయకులు దేశమంతా నిరసనలు చేస్తారు

టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్



వరంగల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ తెలంగాణ మంత్రి కెటీఆర్ రాష్ట్రంలో అనుమతి ఇవ్వం అనడం హాస్యాస్పదమని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. వరంగల్ తూర్పులో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు శాంతియుత నిరసన మౌన దీక్షలకు కేటీఆర్ రాష్ట్రంలో అనుమతి ఇవ్వం అనడంతో హాస్యాస్పదం అన్నారు. మహారాష్ట్రకు పర్యటనకు 400 వాహనాలతో ర్యాలీగా వెళ్లడం ఎవరి అనుమతి తీసుకొని వెళ్లారో గుర్తుకు చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం మిమ్మల్ని ఏమైన ఇబ్బంది పెట్టిందో మీకొక నీతి, మాకొక నీతా అని హేద్దేవా చేశారు. బిఆర్ఎస్ కంటె టిడిపి జాతీయ హోదా ధవాళ్ల కాలం సీనియర్ అని ఇంతకీ కేటీర్ భారతదేశంలోనే ఉన్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం భారతీయ పౌరుడు ఏ రాష్ట్రంలో నైన శాంతియుతమైన నిరసన కార్యక్రమాలు చేసే స్వేచ్ఛ, రాజ్యాంగం కల్పించిందని హితువు పలికారు. పవిత్రమైన హోదాలో ఉండి రాజకీయ చిల్లర మాటలు మాట్లాడం సిగ్గు చేటని హోదాకు తగ్గట్టుగా మాట్లాడం నేర్చుకోవాలని అన్నారు. ప్రపంచంలో 70 దేశాల్లో చంద్రబాబు నాయుడుకు సంఘీభావంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని మీ తాటాకు, చప్పుళ్లకు భయపడే ప్రసేక్తే లేదని నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.ఎల్ శ్రీధర్, శిరబోయిన రాజు, కాసుల సురేష్, పిట్ట సత్యనారాయణ, లింగ బత్తిని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో

ఉచిత కార్డియాక్ వైద్యశిబిరం

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ కార్డియాలిస్ట్ డాక్టర్,ఆర్.మాధవి



పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

వరంగ్ నగరంలోని నర్సంపేట రోడ్డు వెంకట రామ టాకీస్ పక్కన గల సంరక్ష సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉచిత కార్డియాక్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. గత నాలుగురోజులుగా ఈ శిబిరానికి విశేష స్పంద వస్తుంది. కార్డియాక్ వ్యాధుల పట్ల అవగాహనతో ప్రజలు అధిక సంఖ్యలో వైద్య శిబిరానికి హాజరవుతున్నారు. ఉచిత కన్సల్టేషన్, ఇసిజి, బిపి షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. వీటితో పాటు అతి తక్కువ ధరలో కార్డియాక్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని డాక్టర్ పోలం నటరాజ్ తెలిపారు. ఇందులో భాగంగా ఐదుగురు సీనియర్ కార్డియాలిస్ట్‌లతో శిబిరం విజయవంతంగా నడుస్తుంది. ఈ శిబిరంలో డాక్టర్ ఆర్.మాధవి, డాక్టర్ ఆర్.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన వారు, అలాగే ఊబకాయస్తులు, జంక్‌ఫుడ్ తినేవారు ఇలాంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని సరైన వైద్య పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ డైటీషియన్ సలహా మేరకు భోజన అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. నాలుగో రోజు శిబిరంలో 86 మందికి పరీక్షలు చేయడం జరిగిందని, అందులో 45 మందికి అతి తక్కువ ప్యాకేజీతో పరీక్షలు చేసుకున్నారని తెలిపారు. వీరితో పాటు డాక్టర్ శ్రీనివాస్, ఆర్.దుస్స, సిటి టెక్నీషియన్స్, అక్షయ్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు జాగీర్‌లో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ, నగర మేయర్



పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త

మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం బల్దియా పరిధి 40 వ డివిజన్ ఉర్సు జాగీర్‌లో ఖమల్‌పాషా హవేలీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణిలు హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి సయ్యద్ ఏహియ పాషా ఖాద్రి, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ షమీం, ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సాదిక్, రబ్బాని పాషా ఖాద్రి, యాకూబ్ పాషా, సలీం తదితరులు పాల్గొన్నారు.

## కడియంకి స్వాగతం పలికిన ఎంపీపీ

ఐనవోలు,ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామానికి ఆత్మీయ సమ్మేళన సభకు వచ్చిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. కడియంను కలిసిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మునిగాల సమ్మయ్య, సర్పంచ్‌లు గోకే రేణుక శ్రీనివాస్, గండి మల్లిక రమేష్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ, నాయకులు



# వరికోల్‌లో ఎమ్మెల్యే చల్లా,ఎమ్మెల్సీ పోచంపల్లికి గ్రామస్తుల నిరసన సెగ

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి గ్రామం నుండి ఒక్క ఓటు కూడా పడది...వైరల్ అయిన వీడియో



**నడికూడ,ప్రభాతవార్త:**
ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సొంత గ్రామమైన పరకాల నియోజక వర్గం నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి గ్రామస్తుల నుండి నిరసన సెగ తగిలింది. వారు గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతుండగా కొందరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో సమావేశం రసాభసాగా కొనసాగింది.గ్రామంలో గృహలక్ష్మి, దళితబంధు, డబుల్‌బెడ్రూంల విషయంలో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి సమావేశంలో మాట్లాడుతుండగా గ్రామస్తుల నుండి నిరసనకారులు ఆగకపోవడంతో సమావేశం నుండి వెళ్ళి పోతామని మాట్లాడడానికి సమయం కావాలని కోరాల్సిన పరిస్థితి కనపడింది.అయినా సమావేశం మధ్యమధ్యలో వారి నిరన ఆపకపోవడం ఓ వ్యక్తి అక్కడే ఉన్న చెట్టును ఎక్కి నిరసన తెలపడం జరిగింది.నిరసన వ్యక్తం చేస్తున్న వ్యక్తులను పోలీసులు కంట్రోల్ చేయడంతో సమావేశం కొనసాగింది. ఏ.పి.ఎల్ హెల్త్ కేర్ లి. వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం మరియు 3 కోట్ల 90 లక్షలతో వరికోల్ నుండి హైబోత్‌పల్లి,వరికోల్ నుండి చర్లపల్లి వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా వరికోల్ గ్రామానికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో అభివృద్ధి చేశానని అన్నారు.గ్రామంలో సొంత డబ్బులు ఖర్చు పెట్టి అభివృద్ధి చేస్తున్నానని,తన సొంత భూమిని సైతం ఎస్సీ కార్పోరేషన్‌కు ఇచ్చానని,గ్రామంలో ప్రతీ వాడకు సీసీ రోడ్డు వేసి అభివృద్ధి చేశానని తెలిపారు.గ్రామస్తులు గమినించాలని అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఎమ్మల్యే చల్లా ధర్మారెడ్డికి పూర్తి మెజారితో ఓట్లు వేసి గెలిపించాలని తెలిపారు.వారు మాట్లాడుతున్న క్రమంలో అక్కడే ఉన్న కొందరు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఒక్క ఓటు కూడా వరికోల్ నుండి పడదని మాట్లాడడం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం జరిగింది.

# వరంగల్ వార్త

# సయ్యద్ వస్సీం ఆధ్వర్యంలో

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ

## ముఖ్య అతిధిగా హాజరైన మాజీమంత్రి కొండా సురేఖ



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచంమైదాన్ జంక్షన్‌లో 22వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ కొండ వీరాభిమాని సయ్యద్ వస్సీం ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లింలు జరుపుకున్నారు. మాజీ మంత్రి కొండా సురేఖ ఈ పండుగకు ముఖ్యఅతిధిగా హాజరై ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు, పాయసం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల గోస ప్రభుత్వాలకు పట్టింపు లేదా

## ఏండ్ల నుండి వెట్టి సాకిరి చేస్తున్నాం

## అంగన్వాడీ టీచర్ల డిమాండ్



**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**
మండల అధ్యక్షురాలు కునుకుంట్ల రామాదేవి సిఐటియు నాయకులు పుల్ల అశోక్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో సమాన హక్కు సమాన వేతనం కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె సానుకూలంగానే చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని అన్నారు.అంగన్వాడీ సెంటర్లు బాల్ బడి 1975 అక్టోబర్‌లో యుద్ధ ప్రతీకంగా ఏర్పాటు కాగా ఇప్పటికీ 48 ఏండ్ల చరిత్ర ఉన్న అంగన్వాడీలకు ప్రసుత్తం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా లేదన్నారు. అంగన్వాడీలు చేస్తున్నా సేవలు గణనీయం అని వారు అన్నారు.అంగన్వాడీ సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వైబోపేతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం



**సంగెం,ప్రభాతవార్త**
సంగెం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఈ నెల 18 నుండి ప్రారంభమైన విగ్నేశ్వరుని నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిభావంతో పూజలు నిర్వహిస్తు నిత్యం అన్నదాన కార్యక్రమాలు పోటాపోటీగా నిర్వహించారు. నవరాత్రుల పూజలో భాగంగా గణనాథుడి మండపాల వద్ద తొమ్మిదిరోజుల పాటు భక్తులు ఎంతో భక్తిభావంతో మండపాల వద్ద భజనలు గణపతి కీర్తణలు ఆలపిస్తూ తెల్లవారు జామునే దైవ సుప్రభాతంతో భక్తులను భక్తిపరవశంలోకి మళ్లించి వారి మనసు ్ర దైవ చింతనతో నిమగ్నమై ఉన్న భక్తులను గణనాథుడు తన మండపాలకు రప్పించుకుని తొమ్మిదిరోజుల పాటు వేదబ్రాహ్మణుల ద్వారా సంప్రోక్షణలు,అర్చనలు పూజలు జరిపించుకుని ఆ యొక్క శివపార్వతుల తనయుడు విగ్నేశ్వరుడు తమ భక్తులకు అపరమైన ఆశీస్సులు అందిస్తూ పూజలు గావించుకున్నారు. నవరాత్రి చివరి రోజున గణనాథుడి స్వహస్తంలో ఉన్న (లడ్డు)లు మండపాల వద్ద వేలం వేయగా భక్తులు వేలం పాటలో పాల్గొని తమ అదృష్టాన్ని పరీక్షింకొనుటకు ఎవరైతే వేలం ఎక్కువ పాడుతారో ఆయొక్క భక్తునికే వరసిద్ధి వినాయకుని లడ్డు ప్రసాదం దక్కుతుంది.నాటి నుండి వారి కుటుంబం సంపన్నులుగా ఎదుగుతూ సుఖసంతోషాలతో వెలుగొందుతారని భక్తులప్రగాఢ నమ్మకం నేటితో నవరాత్రుల పూజలు జరిపించుకుని భక్తుల నుండి గ్రామ వీధుల గుండా అత్యంత వైభోపేతంగా భాజా భజంత్రీలతో భక్తి కీర్తణలతో కోలాటాలతో కోలహలంగా రక్షక భటుల బందోబస్తుతో భక్తుల నుండి విముక్తి గావించుకుని మళ్లీ సంవత్సరం వస్తానని సెలవు తీసుకుని గణనాథుడు గంగమ్మ తల్లిఒడిలోకి తిన్నగా జారుకుంటుండగా భక్తుల కళ్లల్లో నీళ్ల చెమ్మగిల్లాయి.నేటితో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని వీధులన్నీ బోసిపోయినాయి.గణనాథుడి భక్తులు ఏదో కోల్పోనట్లుగా చింతగా ఉన్నారు.ఏది ఏమైనా మళ్లీ సంవత్సరం వరకు భక్తులు గణనాథుడు ప్రత్యేక నవరాత్రుల పూజల కోసం వేచి చూడాల్సిందే మరి.

# తూర్పులో ఘనంగా మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నరేందర్




**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**
మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా శంభునిపేట జంక్షన్‌లో ఎమ్మెలేనయ నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలేనయ నరేందర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐక్యమత్యం, సర్వ సమాన సమానత్వం ప్రపంచమంతా వెల్లి విరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ జబ్బార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముస్లిం సోదరీ సోదరిమణులకు వస్త్రాలు అందజేశారు. అనంతరం శంబునిపేట వాసి ఆమీర్‌పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశల పద్మ స్వామిగౌడ్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, హైమత్, జబ్బార్, నజీర్, సలావుద్దీన్, ఫిరోజ్, ముక్తార్ మాలిక్, సల్మాన్ హాజరయ్యారు.

# దామెర నివాసి ఢిల్లీలో పారా మిలటరీ జవాన్లపై పాట విడుదల

**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**
మండలంలోని దామెర గ్రామానికి చెందిన కాడారీ బిక్షపతి పారా మిలటరీ ఉద్యోగం చేస్తూ కొంతమంది రిటైర్మెంట్ మిలటరీ జవాన్‌లతో కలిసి అద్భుతమైన భారత దేశంలో ఉన్న మిలటరీ జవాన్లపై పాట రాయడంపై గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఢిల్లీలోని నేషనల్ ప్రెసిడెంట్,సెక్రటరీ చేతుల మీదుగా ప్రారంభం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ భారత మిలటరీ బిఎస్ఎఫ్ జవాన్లపై సినిమా స్క్రిప్ట్ కూడా తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో కాదరి భిక్షపతితో పాటు ఎస్‌పిఆర్ సింఫ్,ఎన్ఎస్ రనదిర్‌సింగ్,తెలంగాణ అధ్యక్షులు భూర సైదయ్య,ఎంఎస్‌రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే

**ఖిలా వరంగల్ సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:**
మిలాద్ ఉన్ నబీ సందర్భంగా శంభునిపేట జంక్షన్ లో ముస్లిం సోదరులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్న పునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ ద్వార జబ్బార్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరీమణులకు ఎమ్మెల్యే చేతుల మీదిగా వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం రక్తనదాన శిబిరం లో రక్తదానం చేసిన ప్రతిఒక్కరిని అభినందించి సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధనల వల్ల శాంతి, సమానత్వం చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, కూడ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, హైమత్, జబ్బార్, నజీర్, సలావోద్దీన్, ఫీరోజ్, ముక్తార్ మాలిక్,సల్మాన్ తదితరులు హాజరయ్యారు.

# నేడు సహకార బ్యాంకులో సర్వసభ్య సమావేశం

**ఎల్కతుర్తి,ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ఉన్న ది విశాల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో 69వ రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, సిఇఓ తిరుపతి తెలిపారు.సంఘ సభ్యులు సమావేశానికి 11 గంటల 30నిమిషాలకు సకాలంలో హాజరు కావాలని వారు తెలిపారు.సంఘ లావాదేవీలు జమలు ఖర్చులు ఆమోదించుట గురించి సభ్యుల ముందు డైరెక్టర్లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

జనగామ వార్త

# నవాబుపేట అంగడివేలం రూ.1.05కోట్లకు దక్కించుకున్న తీగల శ్రీనివాస్‌గౌడ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నవాబుపేట శ్రీ కోదండరామస్వామి దేవాలయ ఆవరణంలోని ప్రతీ శుక్రవారం జరుగు పశువుల సంత పశువుల రశీదు కొరకు ఒక సంవత్సరం అంగడిని వేలంపాటలో రూ.1.05కోట్లకు తీగల శ్రీనివాస్‌గౌడ్ నవాబుపేట గుత్తేదారు దక్కించుకున్నారు. గురువారం జనగామ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేలం పాటలో 13మంది గుత్తేదారులు పాల్గొన్నారు. వీరితోపాటు ఒక ఈ-టెండర్ దాఖలైంది. ఆద్యంతం వేలంపాట పోటాపోటీగా సాగగా వేలం పాటలోనెల్లుట్లకు చెందిన గుర్రం బాలరాజుగౌడ్ అనే గుత్తేదారు రూ.ఒక కోటిరూపాయలకు పాడగా, బూడిద సదానందం గౌడ్ రూ.ఒక కోటి ఐదువందలకు, నవాబుపేటకు చెందిన ఈగల శ్రీనివాస్‌గౌడ్ రూ.1.05కోట్లకు టెండర్ ద్వారా అంగడిని



దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే రూ.18.08లక్షలు అధికమని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖకు చెందిన గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ అధికారి బి.లక్ష్మీప్రసన్న, పర్యవేక్షకులుగా గ్రేడ్1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్, కొడ్వటూరు దేవస్థానం ఈవో వంశీ, జూనియర్ సహాయకులు కుర్రెముల మోహన్‌గౌడ్, సరోజన, సిబ్బంది ఎల్లాగౌడ్, రంపి రమేష్, నవాబుపేట గ్రామసర్పంచ్ బూడిద జయరాజేశ్వర్, నవాబుపేట, పటేల్‌గూడెం ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పీఆర్‌డీ ఇండియా జనగామ జిల్లా అధ్యక్షులుగా అంతగల్ల మహేష్

*జనగామ టౌన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



వికలాంగుల హక్కుల జాతీయవేదిక ఎన్‌పీఆర్‌డీ ఇండియా జనగామ జిల్లా అధ్యక్షులుగా దశాబ్దకాలంగా వికలాంగుల హక్కులకోసం కృషిచేస్తున్న అంతగల్ల మహేష్‌ను రాష్ట్రనాయకులు ఎంపికచేశారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో గురువారం దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని సంఘం వ్యవస్థాపకుడు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు అంతగల్ల మహేష్‌కు అందచేశారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ వికలాంగుల ఆత్మగౌరవం, హక్కుల సాధన, వికలాంగుల సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పీఆర్‌డీ ఇండియాలో తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు వ్యవస్థాపకులు తుడుం రాజేందర్‌కు, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్‌కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లసాని నర్సింగరావులకు కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో వికలాంగుల హక్కుల కోసం, వికలాంగుల ఐక్యతకోసం అన్నిసంఘాలను కలుపుకుని వికలాంగులకు మరింత కృషి చేస్తానని తెలియచేశారు.

## మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల దరఖాస్తుకు ఆహ్వానం

*జనగామ రూరల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయడానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో బోటనీ, మైక్రోబయాలజీ, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్కోపోస్టు ఖాళీగా ఉందని, జనరల్ అభ్యర్థులకు సబ్జెక్టులలో 55శాతం, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులు ఉండాలని పేర్కొన్నారు. పీహెచ్‌డీ, నెట్, సెట్, బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని, ఆసక్తిగల అభ్యర్థులు అక్టోబరు 3వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949698695 / 8897538351 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## కాంగ్రెస్, బీజేపీ పాలితప్రాంతాల్లో పథకాలు అమలవుతున్నాయా..

*జఫర్‌గడ్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* దేశంలో కాంగ్రెస్, బీజేపీ పాలించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా అని బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కోణాచలం క్లస్టర్ గ్రామంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కడియం మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీ కార్డులను హామీగా ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి చూస్తుందన్నారు. ఆ గ్యారంటీ కార్డు సైతం తెలంగాణ పథకాలనుంచి పుట్టినవేనని, ముందుగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తరువాత తెలంగాణలో ప్రచారం చేయాలని సూచించారు. మాయమాటలతో ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ప్రజలు మోసపోరని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీ అంటేనే అవినీతికి మరోపేరని తెలిపారు. ఇక బీజేపీ పేపర్‌కు మాత్రమే పరిమితమైన పార్ట అని గ్రామాలలో బీజేపీకి ఎలాంటి బలం లేదని మోదీ రాష్ట్రంలో సైతం తెలంగాణ పథకాలు రావడంలేదని, నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదిస్తే గ్రామ గ్రామాన ఉన్న సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరించి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ముందువరుసలో ఉంచుతానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సొంటిరెడ్డి సంపత్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాజేష్‌నాయక్, పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ ఎంపీపీఅయోధ్య, ఎంపీటీసీ దేవేందర్, పాల్గొన్నారు.

## జక్కులుద్దీలో నేటి నుంచి స్పోర్ట్స్

*వరంగల్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* వరంగల్ జిల్లాలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో శుక్రవారం నుంచి రెండురోజులపాటు ఉమ్మడి జిల్లాస్థాయి అథ్లెటిక్స్ స్పోర్ట్స్ నిర్వహించబోతున్నట్లు హోస్ట్ ప్రిన్సిపాల్ జి.భిక్షపతి తెలిపారు. జక్కులుద్ది పాఠశాల/కళాశాలలో గురువారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 8బాలుర పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులకు అండర్ 14, 17లల ఖోఖో, వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, కబడీనడ, హ్యాండ్‌బాల్, టెలికాయిట్, చెస్ పోటీలతోపాటు అథ్లెటిక్స్ నిర్వహించబోతున్నామని తెలిపారు. పోటీలలో 750మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. క్రీడలను తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ కార్యదర్శి బి.షఫీ ఉల్లా ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా ఆర్‌ఎల్ సీ-1 శ్రీపాల, ఆర్‌ఎల్‌సీ-2 శ్రీనివాస్‌తోపాటు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, ఈవెంట్ ఇన్‌చార్జిలు, పీడీలు, పీఈటీలు, స్టాఫ్‌నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :*



మండలంలోని గంగాపూర్‌లో మృతిచెందిన ఎలికట్టె నర్సింహులు కుటుంబాన్ని గురువారం గ్రామసర్పంచ్ సుశీలతోపాటు పలువురు సందర్శించి సంతాపం తెలిపారు. ఈసందర్భంగా గ్రామానికిచెందిన ఎద్ల మధుసూదన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందించి సానుభూతి తెలిపారు. అదేవిధంగా నర్సింహులు మృతిపట్ల కాంగ్రెస్‌పార్టీ నాయకులు జిల్లెల సిద్దారెడ్డి, ఎంపీటీసీ మసూద్, నల్లగోని పుష్పబాలకిషన్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఉమాపతి, నాయకులు జ్యోతిభాస్కర్, యూత్‌నాయకులు క్రాంతికుమార్, జిల్లారాములు తదితరులు పాల్గొని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అందచేసిన ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబసభ్యులకు అందచేశారు.

## వినాయక మండపాలలో అన్నదానాలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* మండలకేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలింపూర్‌లోని కుమ్మరివాడలో, హనుమాన్ కాలనీలో రెండుచోట్ల అన్న దానాలు చేశారు. గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీకాంత్, యాదిరెడ్డి, అంబదాసు, శ్రీనివాస్‌రెడ్డి, రణదీర్, సత్తిరెడ్డి, చంద్రమౌళి, దాసా రం బాలనర్సయ్య, భాస్కర్, వెంకటేష్, చంద్రమౌళి, శ్రీనివాస్, కనక య్య, శ్రీనివాస్, కర్ణాకర్, శ్రీనివాస్,అంజయ్య, పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఉద్రిక్తంగా మారిన బీఆర్‌ఎస్-కాంగ్రెస్‌పార్టీల ర్యాలీలు

*పాలకుర్తి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారని వారిపై కఠినచర్యలు తీసుకోవాలని గురువారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. కాగా, మంత్రిదయాకర్‌రావు అభివృద్ధి చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ ఇతర పక్షాల నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు వారిపై అక్రమ కేసులు బనాయించినందుకు నిరసనగా అక్రమ కేసులను ఎత్తివేయాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకురాలు ఎన్నారై హనుమాండ్ల యూన్సీరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుంచి రాజీవ్‌చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్‌పార్టీ



మంత్రి దయాకర్‌రావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, బీఎంపీబీఎస్‌పీ ఆఫ్ ఇతర ప్రజాసంఘాల నాయకులు మద్దతుగా పాల్గొన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌పార్టీల నాయకుల పెద్దసంఖ్యలో రాజీవ్‌చౌరస్తాలో ఉండడంతో ఇరువర్గాలు ధర్నాకు పూనుకున్నారు. దీంతో వారిని పోలీసులు అడ్డుకున్నప్పటికీ ఇరుపార్టీల నాయకులు భీష్మించుకున్నారు. పోలీసులు యూన్సీ రెడ్డి ఇతర వామపక్ష నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమ నాయకురాలిని ఎందుకు అరెస్టు చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రశ్నించారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇరువురు పార్టీల నాయకులు పోటాపోటీగా నినాదాలు చేయడంతో ఒక్కసారిగా పరిస్థితిలో ఇరువర్గాలు దాడిచేసుకునే స్థాయి కనిపించడంతో జనగామ డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరింపచేసి ఆందోళన చోటుచేసుకోకుండా ఇరువర్గాలను సమన్వయ పరిచి వారిని అక్కడినుంచి పంపించి వేశారు.

# నేను ఎక్కడా అవినీతికి పాల్పడలేదు

**- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి**



*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం డివిజన్‌కేంద్రంలోని శివునిపల్లి గ్రామంలోని కెఆర్.గార్డెన్‌లో ఎంపీటీసీ బూర్ల లతశంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను 35సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. తనను నాలుగుసార్లు ప్రజాప్రతినిధిగా గెలిపించారని నియోజకవర్గ ప్రజల గౌరవానికి భంగం వాటిల్లకుండా పనిచేస్తానని తెలిపారు. పని చేస్తానని చెప్పి ఎవరి వద్ద కూడా డబ్బులు తీసుకోలేదని ఆ విధంగా తీసుకున్నానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని అన్నారు. తాను 2003లో మంత్రిగా ఉన్నప్పుడు దేవాదుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. దేవాదుల ద్వారా రెండుపంటలకు సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రైతులకు 24గంటల ఉచిత కరెంటుతోపాటు మోడల్ స్కూల్, కస్తూరిబా విద్యాలయం ఏర్పాటు చేసి దీనిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. రాబోయే రోజుల్లో శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, చాగల్లు గ్రామాలను కలిపి మున్సిపాలిటీ చేసి సీఎం కేసీఆర్‌ను ఒప్పించి నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వాలు తమ స్వార్థం తప్ప ప్రజల కష్టాలు ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రకటించిందని, అవి కర్ణాటక రాష్ట్రంలో అమలు చేయలేదని, తెలంగాణలో ఏవిధంగా అమలు చేస్తుందని ప్రశ్నించారు. తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే కడియం మార్కు అభివృద్ధి చూపిస్తానని అన్నారు. అనంతరం జిల్లానాయకులు బూర్ల శంకర్ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి ఎన్నికల వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ఎంపీటీసీ రజాక్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్, లకావత్ సునీత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అంగడి సమ్మక్క, మాజీ ఉపసర్పంచ్ గుర్రం శ్రీనివాస్, జిల్లానాయకులు కొంతం శ్రీనివాస్, చిగురు విజయ్, అరెల్లి అశోక్, బూర్ల రాజు,గాదెపాక సుధాకర్‌బాబు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి గుర్రం వినయ్ పాల్గొన్నారు.

# ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



*దేవరుప్పుల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* దేవరుప్పుల మండలం లకావత్ తండా గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ యాకన్న ఉపాధ్యక్షుడు నాయకుడు అజ్మీర కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన మూడ రమేష్, లకావత్ నరేందర్, లకావత్ నరసింహ, లకావత్ భద్రం, లకావత్ శ్రీను, లౌడియా రవి, మూడా బీమడు, మూడ రాజేందర్, లౌడియా మోహన్, గోద మోరేసింగ్, మూడ రాములు, బోడ శ్రీనివాస్, ప్రేమ్‌సింగ్ లకు ఝాన్సీరెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరడం సంతోషమని, పార్టీ కార్యకర్తలకు ఎప్పటికి అండగా ఉంటానని ఆమె తెలిపారు.

# అక్రమ కేసులు బనాయించడం తగదు

**- కార్యకర్తలు భయపడవద్దు**

**అండగా ఉంటా**

**- ఝాన్సీరెడ్డి**



*పాలకుర్తి, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కాంగ్రెస్‌పార్టీ ఇతర పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం తగదని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద, కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల మీద అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ మండలకేంద్రంలో కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ(ఎంఎల్)లిబరేషన్, బీఎస్పీ, టీడీపీ ఆప్, బీఎంపీ ప్రజాసంఘాలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆమె మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇచ్చిన హామీలను విస్మరిస్తూ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుంటే కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తుంటే వారి మీద కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, స్వతంత్ర భారతదేశంలో ప్రశ్నించే హక్కులేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద కేసులు బనాయిస్తూ చూస్తూ ఊరుకునేది లేదని, బీఆర్ఎస్‌పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరుకూడా భయపడవద్దని మీకు అండగా కాంగ్రెస్‌పార్టీ,నేను ఉంటానని తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు జలగం కుమార్, భాస్కర్ ఆదినారాయణ, కృష్ణమూర్తి, సురేష్, ప్రభాకర్, మహేందర్, భాస్కర్, ఎల్లయ్య, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రాజా, సీపీఎం నాయకులు సోమన్న, బీఎస్‌పీ పార్టీ నాయకులు భాస్కర్, సీపీఐ నాయకులు సాంబయ్య, టీడీపీ నాయకులు గజ్జెల్లి వెంకన్న, బీఎంపీ పార్టీ నాయకులు నరేంద్రపవార్, ఆమ్ ఆద్మీ పార్టీనాయకులు సురేష్, దేవరాయ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# ఆర్యవైశ్యసంఘం జిల్లా కోశాధికారిగా అయిత బుచ్చిబాబు



*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* ఆర్యవైశ్యసంఘం జనగామ జిల్లా కోశాధికారిగా శివునిపల్లి గ్రామానికి చెందిన అయిత బుచ్చిబాబును నియమించినట్లు జిల్లా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పార్శి కమలేకుమార్ ప్రకటించారు. ఈసందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు, సహకరించిన ప్రతీ ఒక్కరికి బుచ్చిబాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర నాయకులు జొన్నల రాజేశ్వర్, మండల నాయకులు పార్శి కృష్ణరావు, నాగబండి వెంకటరాంనర్సయ్య, పాలకుర్తి, సోమశేఖర్, కృష్ణమూర్తి, అంచూరి కృష్ణారావు, పడకంటి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# మల్లికార్జున్ ఖర్గేను కలిసిన ఇందిర



*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* బెంగళూరులో అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఖర్గే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై ఖర్గేతో చర్చించారు. రానున్న రోజులలో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి కృషి చేస్తున్నామని ఖర్గేకు వివరించారు.

# వేలంలో రికార్డుస్థాయిలో 71వేలకు గణపతిలడ్డును దక్కించుకున్న దొడ్డరాజ్‌కుమార్



*జఫర్‌గడ్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* జఫర్‌గడ్ మండలకేంద్రమైన ఆర్యవైశ్యసంఘం హాలులో ప్రతిష్ఠింపబడిన గణపతి విగ్రహంవద్ద పెట్టిన లడ్డును వేలంపాటలో రికార్డుస్థాయిలో రూ.71వేలకు స్థానిక ఫర్టిలైజర్ వ్యాపారి దొడ్డరాజ్‌కుమార్ దక్కించుకున్నారు. గత దశాబ్దకాలంగా వైశ్యసంఘం హాలులో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తూ వస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి లడ్డూకోసం పలువురు భక్తులు పోటీపడడం జరిగింది. చివరికి రూ.71వేలకు దొడ్డరాజ్‌కుమార్-కవిత దంపతులు దక్కించుకున్నారని గణేష్ ఉత్సవ కమిటీ ప్రకటించింది.

# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కల్నల్ భిక్షపతి

*చిల్పూర్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలంలోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామిని గురువారం ముదిరాజ్ కులబంధువులతో మాజీ సైనికుడు, డాక్టర్ కల్నల్ భిక్షపతిదంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జనగామకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని మర్యాదపూర్వకంగా కోరారు. అలాగే తమ ముదిరాజ్ కులంలో 60లక్షల మంది జనాభా ఉన్నా ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదని, జనగామ జిల్లాకు ముదిరాజ్‌లకు సీటు ఇవ్వాలని ఒరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహాసభ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రపు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు జంగిడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూరునాగారం, ములుగు

## ముదిరాజ్ సంహా గర్జనకు తరలి రావాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) ఆధ్వర్యంలో అక్టోబర్ 1 ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ సింహాగర్జన సభను విజయవంతం చేయాలని మండలంలోని ఉప్పరపల్లి, కోనాపురం, అక్కలచెడ, లింగపూరం గ్రామాలలో పర్యటించి సింహ గర్జన కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం జనాభా కలిగిన ముదిరాజ్ యువత రిజర్వేషన్లు లేని మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, విద్య, ఉద్యోగం, సాధికారత కోసం మెపా ఏర్పాటు చేశామని అనేక సంవత్సరాలుగా ముదిరాజులు అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురవుతున్నారని అన్నారు. ముదిరాజుల చిరకాల వాంఛ అయిన బిసి–డి నుండి బిసి –ఏలోకి మార్చడం, లేక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో పాటు మీమెంతో మాకంత అనే నినాదంతో గర్జన సభ జరగబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయులు బోనాల శ్రీను, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబ రాజు ముదిరాజ్, చీరబోయిన భిక్షపతి, చెలుకపెల్లి వీరాస్వామి, భిక్షపతి, ఈర్ల రమేష్, మండల కుమారస్వామి, రాములు, స్వామి, దేవేందర్, రాజేష్, రాజు, ఐలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థ నిర్మూలనకు ఉద్యమించాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



తరతరాలుగా భారతీయ సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో వికలించి వేసి, కులం, మతం లేని నవ సమాజ స్థాపనకు ప్రజలంతా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సూర్యాపేట తండా గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో భారతదేశంలో కుల నిర్మూలన ధ్యేయంగా మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా కుల నిర్మూలన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్డూరి రాజు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు అధికార గద్దెనెక్కేందుకు సమాజంలో కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధారావత్ వీరు, ఈర్య , మధు, బికరి, జ్యోతి, బోయిన సంపత్, పి స్వామి, పి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శోభాయాత్రలో పాల్గొన్న డీఎస్పీ

కొత్తగూడెం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:

గణపతి నిమజ్జనం సందర్భంగా గణేష్ టెంపుల్ నుంచి మొదలైన శోభాయాత్రను డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ప్రారంభించారు. బీఎస్పీ రాష్ట్ర ప్రరధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్నారు. అన్ని విఘ్నాలు తొలగాలని, నియోజక వర్గానికి మంచి రోజులు కావాలని, ప్రజలకు అంతా శుభాలే కలగాలని కామేష్ వేడుకున్నారు.

# ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**-సిపిఐ ఎంఎల్ జిల్లా**

**కార్యదర్శి మారపెల్లి మాల్లేష్**

టేకుమట్ల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



టేకుమట్ల మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు చేస్తున్నటువంటి దీక్ష న్యాయ బద్దమైనది. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను న్యాయ బద్దమైనది. ప్రభుత వ్వం వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ ఆశ కార్యకర్తలు చేస్తున్న దీక్షనాలుగో రోజు చేరుకుంది. ఈ దీక్షకు సంపూర్ణ మద్దతుగా సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఆరేపల్లి మల్లేష్ జిల్లా కమిటీ తరపున స ంపూర్ణ మద్దతు తెలియజేస్తూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను ఈ రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల శ్రమను దోచుకుంటూ ఉంది శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవ చేస్తూ గ్రామాలలో ప్రతిరోజు ఇంటింటికి తిరుగుతూ సేవలు చేసినారు. ఆయన వారిని ప్రభుత్వం గుర్తించకుండా కాలయపన చేస్తుంది అని అన్నారు. ఆశా కార్యకర్తల డిమాండ్స్‌ను పరిష్కరించాలి ప్రమాద భీమ సౌకర్యాన్ని కల్పించాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి ఆశా కార్యకర్తలను ఏఎన్ఎంలుగా గుర్తించాలి కనీసం వేతం 20000 ఇవ్వాలి ఉద్యోగ భద్రత అవకాశం కలి ్పంచాలి ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలి హెల్త్ కార్డులు అందించాలని అన్నారు. ఆశా కార్యకర్తలను చిన్నచూపు చూడకుండా తక్షణమే వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వాళ్ల న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మా మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు కసర వేణి కుమార్, మండల నాయకుడు సాద శ్రీనివాస్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు గద్దల రమేష్..?

పాల్వంచ, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, దంతెలబోర ఎస్సి కాలనీ సర్పంచ్ గద్దల రమేష్ బిఆర్ఎస్‌లో చేరబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. గద్దల రమేష్ కొద్దికాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం, ఇటీవల తన ముఖ్య అనుచరులతో సమావేశమై తన ఆవేదనను వ్యక్తం చేశారని తెలుస్తోంది. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్ట పడి పని చేస్తున్న నాయకున్ని పాల్వంచ మండలంలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయించి పార్టీ కోసం ఎంతో కష్టపడి మండలంలో 36 గ్రామ పంచాయతీల్లో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటికీ పార్టీని నమ్ముకుని ఉన్న ఏకైక కాంగ్రెస్ సర్పంచ్. అపుడు, ఇపుడు పార్టీ కోసం ఎంతో కష్టపడి పని చేసి వ్యక్తి గద్దల రమేష్, తనకు కనీస సమాచారం లేకుండా మండలాధ్యక్షుని పదవి వేరే వ్యక్తిని ఎంపిక చేయడంతో తన అనుచరులు జీర్ణించుకోలేక పోతున్నారని తెలుస్తోంది. త్వరలోనే వెయ్యి మందితో ర్యాలీగా బిఆర్ఎస్‌లోకి తన ముఖ్య అనుచరులతో చేరబోతున్నట్లు సమాచారం.

# నిమజ్జనానికి పోలీసుల గట్టి బందోబస్తు

**- అవాంఛనీయ సంఘటనలు**

**జరగకుండా చర్యలు**

**- ఎస్పీ ఆదేశాలతో బందోబస్తును**

**పర్యవేక్షించిన డీఎస్పీ**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 28 - ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని భద్రాచలం గోదావరి నదికి విగ్రహాల నిమజ్జనానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు



కలగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ రెహమాన్ పర్యవేక్షణలో వివిధ ప్రాంతాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా భద్రాచలం గోదావరి నదిలో గణేష్ నిమజ్జనానికి వెళ్లే వాహనాలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం కోసం వినాయక విగ్రహాలను మంటపాల నుంచి వీలైనంత త్వరగా బయల్దేరి పోలీసులకు సహకరించాలని ఇప్పటికే పోలీసులు సూచనలు చేయడంతో విగ్రహాలన్నీ జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. కొత్తగూడెం త్రీటౌన్ సెంటర్‌లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద వచ్చే వాహనాలు, అదే విధంగా వచ్చిపోయే విగ్రహాలను చూసేందుకు వచ్చే భక్తులతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా సీఐలు, ఎస్సైలు చర్యలు తీసుకున్నారు. గణేష్ శోభాయాత్రలోని వాహనాలు రోడ్డుకు ఒకవైపు వరుసగా ఒక క్రమ పద్దతిలో వెళ్లాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా రోడ్డుకు అడ్డంగా వాహనాలను నిలపరాదని, డీజేలకు అనుమతి లేదని, సౌండ్ బాక్సులను మాత్రమే వినియోగించాలని, ఎవరైనా డీజేలను వాడితే పోలీసులు అట్టి ఉత్సవ కమిటీలపై కేసు నమోదు చేసి డీజేలను సీజ్ చేయడం జరుగుతుందని పోలీసులు నిబంధనలు విధించడంతో కమిటీ సభ్యులు వాటిని ఫాలో అవుతున్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పర్యవేక్షణలో త్రీటౌన్ సీఐ మురళి, టూటౌన్ సీఐ రమేష్, వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.



## పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం ఆగదు

కురవి, ప్రభాతవార్త



ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవానికి ఇండ్ల స్థలాలు దక్కేవరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. గురువారంకురవి శివారులో పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లస్థలాలు పంచకపోవడం, పక్కా గృహాలు నిర్మించకపోవడంవల్ల పేదలు ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి గుడిసెలు వేసుకుంటున్నారని దీనికిప్రభుత్వమే బాధ్యత వహించి అర్హులైన ప్రతి పేదవాడికి ఇంటిస్థలంతో పాటు గృహలక్ష్మి పథకం కింద ఇళ్లుమంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు నిజమైన అర్హులను మరిచి గులాబిపార్టీకి చెందిన వారినే ఎంపిక చేయడం అన్యాయం అన్నారు. ఒక్క దళితబంధు పథకం ఐదుగురికి పంచడం ఇదేఎక్కడి జీవోనో అర్థం కావడంలేదని, ఓట్లను కొల్లగొట్టడం కోసం ఈ విధమైన చౌకబారు విధానాలు అవలంభించడం తగదన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్,కన్నె వెంకన్న, దూదికట్ల సారయ్య, బూర్గుల కృష్ణ, బొల్లం ఉప్పలయ్య, నాగరాజు, నితిన్, ఏసుమనితదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య



గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని ఉత్సవ కమిటీలు ఆధ్వర్యంలో గురువారం గణపతి బొప్పామోరియా, బోలోగణేష్ మహరాజ్‌కే జై అంటు నామా స్మరణాలతో గంగమ్మ ఒడిలోకి సాగనంపి పోయి రావయ్య గణపయ్య అంటు ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. వైభవంగా ఊరేగింపు నిర్వహించగా ఇంటింటా హరతులు అందించారు. పాఖాల ఏటి చెక్‌డ్యాం వద్ద నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాట్లు చేసి సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్‌వెంకన్నతో కలిసి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయితీ సిబ్బంది, పోలీస్‌సిబ్బంది, వివిధ రాజకీయనాయకులు, ప్రముఖులు, యువత, ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి లడ్డుప్రసాదం పాట రూ.1,45,116



గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:

వర్తక సంఘభవన్‌లో గణేష్ యుసేనా ఆధ్వర్యంలో విఘ్నేశురుడు మండపం గురువారం నిర్వహించిన లడ్డుప్రసాదం పాటను గణేష్ యువసేనా జూనియర్ టీం తాళ్ళపల్లి రాహుల్, రోహజత్, స్రవంత్, నల్లమాససాయి, హరీష్, వంశీ, కత్తినాగరాజు, అజయ్, శ్రీకాంత్, నవదీప్, పవన్,లు 1లక్ష45వేల 116రూపాయలకు దక్కించుకున్నారని గణేష్‌యువ సేనా కమిటి సభ్యులు తెలిపారు.

## విఘ్నేశ్వరుడి శోభయాత్రలో భక్తులకు మజ్జిగ పంపిణి

గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:



గణనాధుడి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలో గణేష్‌కమిటి ఆద్వర్యంలో నవరాత్రులు పూజలు అందుకున్న గణపయ్యలను వివిధ గ్రామాలు, మండల కేంద్రంలోని మండపాల వద్ద వినాయక విగ్రహాలను శోభయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని సురేఖ మెడికల్ యజమానులు కమల్‌కుమార్ అగ్రవాల్, మనోజ్‌కుమార్ అగ్రవాల్ ఆద్వర్యంలో శోభయాత్రలో పాల్గొన్న గణేష్ కమిటి సభ్యులు, భక్తులకు ఉచితంగా చల్లని మజ్జిగ, తాగునీటిని సరఫరా చేసి భక్తుల దాహాన్ని తీర్చారు. విఘ్నేశ్వరుడి నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్న మండల పరిధిలోని భక్తులందరికి ఉచితంగా మజ్జిగ, తాగునీరు సరఫరా చేసినందుకు ప్రముఖులు, భక్తులు అభినందనలు తెలిపారు.

## అసమానతలపై అక్షర యుద్ధం చేసిన జాషువా

మరిపెడ,సెప్టెంబర్28, ప్రభాతవార్త




అసమానతలపై అక్షరయుద్ధం చేసిన నవయుగ చక్రవర్తి వైతాళికుడు గుర్రం జాషువా అనికెవిపిఎస్ మదల అధ్యక్షుడు తప్పట్ల విజయ్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోనిస్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయనకుఘనంగా నివాళులు అర్పించారు. విజయ్ మాట్లాడుతూ.. కవితనే ఆయుధంగాచేసుకొని వర్ణవ్యవస్థపై సంకుచిత భావాలతో అక్షరస్త్రాలను సంబోదించిన గొప్ప కవి,రచయితగుర్రం జాషువా అని అన్నారు. అనేక అవార్డులు, పుస్తకాలను రచించి సమాజాన్ని మేల్కొల్పినమహనియుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పత్తిపాటి వినయ్, నందిపాటి నవీన్, మల్లెపాకవిజయ్, గోపి, రమేష్, మధుసూదన్, వడ్లకొండ నరేష్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి



మహబూబాబాద్, సెప్టెంబర్28, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్నభోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లాకార్యదర్శి కుంట ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె శిభిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జివో నెంబర్ 8ప్రకారం పెంచిన వేతనాలను ఏరియర్స్‌తో సహా వెంటనే చెల్లించాలన్నారు. 2022మార్చి 15న సిఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా రూ.2వేల వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. పెండింగ్ వేతనాలనువెంటనే చెల్లించి కొత్తమెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలన్నారు. లేనియెడలసమ్మెను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, పొతుగంటి మల్లయ్య, యూనియన్‌జజిల్లా అధ్యక్షురాలు వేముల రుజన్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ, సుజాత, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు



మహబూబాబాద్, సెప్టెంబర్28, ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని గిరిప్రసాద్‌నగర్ కాలనీవాసుల ప్రధాన సమస్య సిసి రోడ్డుఅని దానికి తన సిడిఎఫ్ నుండి నిధులు మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తెలిపారు. గురువారం కాలనీలోని రోడ్డును పరిశీలించి కాలనీవాసులతో మాట్లాడారు. సిఎంకేసిఆర్ నాయకత్వంలో పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. రానున్నరోజుల్లో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. సిసిరోడ్డుకు నిధులు మంజూరి పట్లకాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో పర్యటించనున్న మంత్రి, ఎంపి,

గార్ల, సెప్టెంబర్28 ప్రభాతవార్త:

మండలంలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాలకు శుక్రవారం గిరిజన శిసంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంట్ సభ్యురాలు మాళోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్‌లు రానున్నారని ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అన్నారు. గురువారం శీలంశెట్టి రమేష్ నివాసంలో ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతు రాంపురం వద్ద పాఖాలయేటి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారని, మండలంలోని పలుగ్రామాలను కలుపుతు బిటిరోడ్లు, గ్రామాలలో అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ శంఖుస్థాపనలకు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## జిల్లా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శిగా సురేష్

మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) సెప్టెంబరు 28 ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన నీరుటి సురేష్ ను జిల్లా పార్టీ అద్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి నియమించాడు .అమేరకు గురువారం నియామక ఉత్తర్వులు అంజేశాడు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులకు కార్యకర్తలు ప్రదానంగా జిల్లాఅద్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు .తాను ఈఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేస్తానని అన్నాడు.

## మేమెంతో మాకు అన్ని సీట్లు కెటాయించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్) సెప్టెంబరు28 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు మాదిగలను చిన్న చూపు చూస్తున్నాయని తమను వాడుకొని వదిలి వేస్తున్నారని అన్నిపార్టీలకు జెండాలు మోయడం దర్నాలు చెయ్యడం ఓటుగా మారడం తప్ప మా జీవితాలలో వెలుగులునింపడంలేదని తాము కోరుకునేది జనాబాలో తామెంతో అ స్థాయిలోనే ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలో అన్నిపార్టీలు సీట్లు కెటాయించాలని జిల్లా యంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా అద్యక్షుడు దళిత రత్న కొండ్రు ఎల్లయ్య డిమాండ్ చేశాడు.గురువారం కెటిఆర్ కాలనీజరిగిన సమావేశంలో మాట్లాడుతూ తాము 19శాతంగా ఉన్నామని అదే జనాబా ప్రాతిపదికగా ఎమ్మెల్యేసీట్లు కెటాయించాలని కోరాడు .ఎస్‌సి వర్గీకరణవిషయంలో కూడా మోసం చేస్తున్నారని బిజెపి అదికారంలోకివచ్చిన 100రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేసిందని తమకు అనుకూలమైన అన్నింటిని అమోదించు కుంటుందని చివరికి వారంరోజులక్రితం మహిళా బిల్లును కూడా అమోదించుకున్న బిజెపికి తమ పట్ల కనీస సానుభూతి కూడా చూపడంలేదని కాని దళితుల ఓట్లుమాత్రం అన్ని పార్టీలకు కావాలి. మాదిగల డిమాండ్ అయిన వర్గీకరణమాత్రం ఈపార్టీలు దోబూచులాడుతున్నాయని ఈ ఎన్నికల్లో తమ సత్తాఏమిటి అన్ని పార్టీలకు రుచి చూపిస్తామని తాము ఈ సారి కీలకంగా మారబోతున్నామని అన్నారు. అన్నిపార్టీలు కేంద్రంపై వత్తిడి తేవాలని అలాగే ఇచ్చిన మాటప్రకారం బిజెపి ఎస్‌సిలను ఎబిసిడిగా వర్గీకరణ బిల్లును పార్లమెంటులో అమోదింప చెయ్యాలని డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో సంఘం నాయకులు దర్మారపుఎలెందర్,పులి శ్రీను,దేవి ఉపేందర్,శ్రీను,సమ్మయ్య, సతీష్,బాలకృష్ణ, సిహెచ్‌రాధ, కుక్కలసుధా,సద్మ,ఎలమ్మ,బుచ్చమ్మ,రజిత తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త



భగత్‌సింగ్ ఆలోచన విధానం నేటికి అనుసరణీయం అని భగత్‌సింగ్ స్టడిసర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి అన్నారు. గురువారం భగత్‌సింగ్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తన 23ఏళ్లజీవితంలో ఏడు సంవత్సరాలు ప్రపంచ దేశాల విప్లవాలను అధ్యయనం చేసి కారల్‌మార్క్స్, స్టాలిన్ రచనలను అవగతంచేసుకొని విప్లవమార్గంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి పోరాడాడని అన్నారు. భగత్‌సింగ్ వారసులుగా నేటి యువత ఆయన ఆశయాలను కొనసాగించేందుకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉప్పలయ్య, సోమ గోవర్ధన్, తండసదానందం, సోమ సైదులు, సత్యం, శ్రీధర్‌రెడ్డి, కె.శ్రీనివాస్, మల్లారెడ్డి, హన్మంతు, వీరన్న, వీరునాయక్, హరీష్, నాగముని, సాయిలు,బావ్‌సింగ్, గోపి, వైద్యులు వెంకట్రాములు, రవీందర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్,ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు క్షీరాభిషేకం

## రోడ్డు నిర్మాణంతో ప్రజల కల నెరవేరుతుంది



నెల్లికుదురు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో,స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ప్రత్యేక చొరవతో ఎన్నో ఏండ్లుగా నెల్లికుదురు,రామన్నగూడెం ప్రజలకు అనుసంధానంగా ఉన్న పెద్దచెర్వు కట్టపై అర్‌అండ్‌బి నిధుల నుండి రూ.2.5కోట్లతో మంజూరి చేయడంపట్ల మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన నాయకులు,నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి,రైతు బంధు మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసిఆర్,ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌కు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామన్నగూడెం,నెల్లికుదురు గ్రామాల ప్రజలకు ఈ పెద్దచెర్వు కట్టపై వెళ్ళడానికి వర్షాకాలం బురుధమయంగా మారి వాహానాతోపాటు కాలినడకకు ఇబ్బందిగా ఉండేదన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మిషన్‌కాకతీయ కార్యక్రమంలో చెరువుల మరమత్తుతో చెరువు కట్టలను వెడెల్పు చేయడం,కట్టకు మరమత్తులు చేయడంతో నేడు కట్టపై రోడ్డు వేయడానికి అనువుగా ఉందంటే తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ ముందుచూపే కారణమన్నారు.సుమారు 2 కిలోమీటర్ల పైచిలుకు ఉన్న కట్టపై తారు రోడ్డు నిర్మాణంనకు అర్‌అండ్‌బి నిధుల నుండి రూ.2.5కోట్లతో మంజూరి చేయడంపట్ల గ్రామ ప్రజల్లో ఆనందం నెలకొందన్నారు.కట్టపై రోడ్డు నిర్మాణం చేయడానికి మంజూరి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఅర్‌కు,రొడ్డు వేయడానికి ఆహార్నిషలు కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్‌లకు రామన్నగూడెం గ్రామప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాశమల్ల పద్మసాయిలు, ఎంపిటీసి పెరుమాండ్ల సుమలతమురళి,వార్డు సభ్యులు శోభన్‌బాబు, మధు,బ్రహ్మం, మల్లెపల్లి అశ్వినివెంకన్న,మాజీ ఎంపిటీసి వీరన్న,బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాశం రమేష్, కనుకం వీరయ్య,యాకయ్య,మల్యాల అశోక్,గాజుల బ్రహ్మం,మైన అంజయ్య,కనుకం కిష్టయ్యలతోపాటు గ్రామ ప్రజలు,పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్‌లో చేరికలు

పెద్దవంగర, సెప్టెంబర్28,ప్రభాతవార్త



మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మైనార్టీసెల్ నాయకులు ఎస్.కె సైదులు బిఆర్‌ఎస్‌లో చేరగా గురువారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్యశ్రీ చైర్మన్ ఎన్.సుధాకర్‌రావు బిఆర్‌ఎస్ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్‌ఎస్‌లో చేరిన వారికి సముచితస్థానం కల్పించి వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. ఆయన వెంట ఎర్రబెల్లి గోపాల్‌రావు, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జునచారి, శ్రీనివాస్, కనుకుంట్ల వెంకన్న, కేశబోయిన కుమారస్వామి, బొనగిరి లింగమూర్తి, గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్, రాసాల సమ్మయ్య ముత్తినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షులుగా సాగర్

నెల్లికుదురు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



నేషనల్ స్టూడెంట్సు యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌యుఐ) మండల అధ్యక్షులుగా మండలంలోని నైనాల గ్రామానికి చెందిన పెరుమాండ్ల సాగర్‌గౌడ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుల బల్మూరి వెంకట్ ఓ ప్రకటనలో అందచేసిన ఉత్తర్వాను మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపెల్లి ప్రభాకర్‌గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్ చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన సాగర్ గౌడ్ మాట్లాడుతూ....తనపై నమ్మకంతో ఈ పదవి ఇవ్వడంతో నాపై బాధ్యత పెరిగిందని,రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలువుకు తనవంతు కృషిచేస్తామన్నారు. తన నియమకానికి సహాకరించిన ఎన్‌ఎస్‌యుఐ జిల్లా ఇంచార్జీ అక్షయ లర్క,రాష్ట్ర అధ్యక్షులు వెంకట్,మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ల యాదవరెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొరిక సాయి శంకర్,జిల్లా ఇంచార్జీ శరణ్‌గౌడ్,జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు రత్నపురం యాకన్న,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ తూళ్ళ ప్రణయ్,కిషన్,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాకేష్,యూత్ నాయకులు సతీష్,నైనాల గ్రామపార్టీ అధ్యక్షులు జాగిరి యాకసాయిలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

తొర్రూరు రూరల్, సెప్టెంబర్28,ప్రభాతవార్త
ఇటీవల మరణించిన మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ కార్యకర్త పులి రాములు కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బిఆర్‌ఎస్ పార్టీ ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని హామి ఇచ్చారు. మంత్రి వెంట మండలపార్టీ అధ్యక్షుడు సీతారాములు, తండ కిష్టయ్య, కిషోర్, బూర్గుల సరోజన, వెంకన్న, ఎంపిటిసి అలివేలుసోమన్న, గౌతంరెడ్డి, చంద్రయ్య, పులి రామచంద్రు, తండ రామస్వామి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా ప్రవీణ్

తొర్రూరు,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త,
తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పయ్యావుల ప్రవీణ్ యాదవును నియమించినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి తెలిపారు.గురువారం మహబూబాబాద్ కార్యాలయంలో నియమాక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ గత ఐదు ఏళ్ళుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని అన్నారు.యువత సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పచెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## రాబోవు ఎన్నికల్లో బిజేపి జెండా ఎగురవేస్తాం

నర్సింహులపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని రాష్ట్ర బిజేపి నాయకులు డాక్టర్ లూనావత్ నెహ్రూనాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో శ్రీవెంకటేశ్వర దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... డోర్నకల్ నియోజకవర్గం నుండి తాను బిజెపి తరుపున పోటీచేయడానికి ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.అధిష్టానం ఆశీస్సులతో నకు టికెట్ రావడం ఖాయమన్నారు.తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు.తెలంగాణలో ఉద్యమకారులను పక్కనబెట్టి ఉద్యమద్రోహులు అందలమెక్కుతున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలంగాణ వాదులంతా ఒక్కటై తెలంగాణ ద్రోహులతో నిండిన బిఆర్‌ఎస్ పార్టీని ఓడించి,బిజేపి గెలిపించడానికి సిద్దంగా ఉన్నారన్నారు.

## నర్సంపేటకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

దుగ్గొండి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
నర్సంపేటకు మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వస్తున్న సందర్బంగా వివిధ గ్రామాల నుండి బిఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్ రావు, ఎంపీటీసీ పిండి కుమారస్వామి, నాయకులు శంకేశి కమలాకర్, కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, నూతనకంటి శ్రీనివాస్, తుమ్మలపెల్లి మహేందర్, తోటకూరి రాజు, వంగేటి అశోక్, మోడెం విద్యాసాగర్, ఎలకంటి కుమారస్వామి, బిరం ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రవక్త జన్మదిన వేడుక

ఇనుగుర్తి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రముఖవ్యాపార వేత్త ఎన్ఎం హుస్సేన్ నిర్మించిన పీరీల మందిరంలో పొల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మహా అన్నధాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ఇస్లాం మతంలో ఈద్‌మిలాద్..ఉన్..నబీ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని,ఇస్లాం మతాన్ని స్థాపించిన చివరి ప్రవక్త మహ్మద్ పుట్టినరోజునే ఈద్ మిలాద్..ఉన్..నబిగా జరుపుకుంటారని, ముస్లీం సోదరులు మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని దైవ ఘట్టంగా జరుపుకుని ఆయన పట్ల ప్రేమను భక్తిని చాటుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మతపెద్దలు, కమిటీ సభ్యులు ఎండి నబి సాహెబ్,న్యాయ సదర్,ఎండి రహీం ఇమామ్,యాకుబ్ పాష,మహబూబ్ పాష, కాజా. సజీర్, సలీం, అమీర్,జావిద్,గద్దం శ్రీకాంత్,ఖాన్,సలీం పాష తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
ప్రతి ఇంటి పరిసరాలను మురికి నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకుని ఆరోగ్యవంతంగా జీవించాలని మేడపల్లి వైద్యాధికారి శశికుమార్ పేర్కొన్నారు.మండలంలోని రామారావు తండలో గురువారం వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ప్రతి ఇంటికి తిరుగుతూ అంటువ్యాధులకు సంబంధించిన సర్వే నిర్వహించారు.ఈ సందర్బంగా వైద్యాధికారి శశి కుమార్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలలోని మురుగు నీరు వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసి రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడపల్లి వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా రాసమల్ల

గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
కాంగ్రెస్‌పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షుడిగా గూడూరుకు చెందిన రాసమల్ల యాకయ్య ఎన్నిక య్యారు. కాగా ఆయన ఎన్నికను గురువారం ఆపార్టీ బ్లాక్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్‌లు ప్రకటించారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా గత కొన్ని రోజులుగా మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నియామకం కొనసాగిస్తున్నారు. అయితే ఇప్పటి వరకు వేసిన కమిటీల్లో ఎన్నిక చాలా చోట్ల ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటించగా గూడూరు పట్టణ కమిటీ ఏర్పాటులో అధ్యక్ష పదవికి పోటీ ఏర్పడినట్లు తెలిసింది. ఈ పదవి కోసం ముగ్గురు స్థానిక నాయకులు పోటీ పడగా మూడు రోజుల క్రితమే ముఖ్య కార్యకర్తల అభిప్రాయాన్ని సీక్రెట్ ఓటింగ్ రూపంలో సేకరించగా యాకయ్యకు మద్దతుదారుల సంఖ్య ఎక్కువగా రావడంతో గురువారం ఆయన ఎన్నికను ప్రకటించారు. యాకయ్య ప్రస్తుతం గూడూరు మేజర్ పంచాయతి వార్డు సభ్యుడిగా కూడా కొనసాగుతున్నారు. కమిటీలో పట్టణశాఖ ఉపాధ్యక్షుడిగా మండల ఉపేందర్, ప్రధాన



కార్యదర్శిగా దోమ ఉపేందర్, కార్యదర్శిగా సూర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తొగరు ఎల్లయ్య, కోశాధికారిగా వంజరి బోయిన శ్రీనివాస్‌లు ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయక్ ప్రకటించారు. కాగా ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, వంటి స్వామి, ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, శివరాత్రి సంపత్, ఎండి రసూల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ బిపిఎంగా అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లు

గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
మండలంలోని అయోధ్యాపురం గ్రామ బ్రాంచి పోస్టుమాస్టర్‌గా పని చేస్తున్న భీమగాని వెంకటేశ్వర్లు తన విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. భారత తపాల శాఖ చేపట్టిన డాక్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (డిసిడిపి)లో భాగంగా నిర్వహిస్తున్న ఐపిపిబి వ్యాపారంలో నర్సంపేట పోస్టల్ సబ్‌డివిజన్‌లోనే అయోధ్యాపురం బిపిఎం



వెంకటేశ్వర్లు తన ఉత్తమ సేవలందించి అధిక మొత్తంలో ఐపిపిబి ఖాతాలు, బీమా పాలసీలు చేయించడంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. తద్వారా ఈ ప్రాంతంలో తపాలాశాఖ ఐపిపిబి వ్యాపారాభివృద్ధికి తనవంతుగా చేసిన కృషిని గుర్తించిన పోస్టల్‌శాఖ ఉన్నతాధికారులు వెంకటేశ్వర్లును ఉత్తమ బిపిఎంగా గుర్తించి అవార్డు అందజేసారు. ఈమేరకు మహబూబాబాద్ కలక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ శశాంక, ఉమ్మడి వరంగల్ పోస్టల్ సూపరిండెంట్ నర్సింహస్వామిల చేతుల మీదుగా వెంకటేశ్వర్లు అవార్డు అందుకున్నారు. ఉత్తమ బిపిఎంగా అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లును తోటి పోస్టల్ సిబ్బందితో పాటు అతని మిత్రులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

## కల్వర్టుపై గుంతను పూడ్చిన కోదండరామ సేవాసమితి



గంగారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
మండలంలోని మర్రిగూడెం రోడ్డుపై కాటినాగారం మూలమలుపువద్ద ఉన్న కల్వర్టుపై ఏర్పడిన గుంతను ఎట్టకేలకు కోమట్లగూడెం కోదండరామ సేవాసమితి ఆధ్వర్యంలో పూడ్చివేసారు. రెండు మాసాల క్రితం కల్వర్టుపై ఏర్పడిన ఈ గుంత క్రమంగా పెద్దదవుతూ ఈ మార్గంలో వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారినప్పటికీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించలేకపోయారు. కల్వర్టు పరిస్థితి గురించి 'వార్త' దినపత్రికలో కథనం కూడా ప్రచురితమైంది. అధికారులు స్పందించకున్నా కల్వర్టు వద్ద గోతి రూపంలో పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించేందుకు కోదండరామ సేవాసమితి ముందుకొచ్చింది. సేవాసమితి చైర్మన్ సైప సురేష్ చొరవతో కల్వర్టు గుంతను గురువారం కంకర, సిమెంట్‌తో పూడ్చి ఇబ్బంది లేకుండా చేసారు. సేవాసమితి సభ్యులు శశికుమార్, మధుచందర్, సంజీవరావు, పవన్‌కళ్యాణ్‌లు స్వయంగా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనగా ఈ ప్రాంత ప్రజలు వారికి అభినందనలు తెలిపారు.

## మేకలమందతో వచ్చిన కొండగొర్రెపిల్ల అప్పగింత

గంగారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



అడవి నుండి తప్పిపోయి వచ్చి మేకలమందలో కలిసిన కొండ గొర్రెపిల్లను తిరిగి అటవీశాఖకు అప్పగించిన సంఘటన మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామంలో గురువారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. పెద్దఎల్లాపురం గ్రామానికి చెందిన గుజ్జ రంగారావు తమ మేకలతో గురువారం అడవికి వెళ్లి వస్తుండగా తన మేకల మందలో ఒక కొండగొర్రెపిల్ల ఉండడాన్ని గుర్తించాడు. వెంటనే ఆయన అదే గ్రామానికి చెందిన నెమురుగొమ్ముల వీరన్నతో కలిసి అటవీఅధికారులకు ఈ సమాచారాన్ని చేరవేసాడు. ఈ క్రమంలో బేస్‌క్యాంప్ ఉద్యోగి దేవరాజు అక్కడికి చేరుకోగా రంగారావు తమవద్ద ఉన్న కొండగొర్రెపిల్లను ఆయనకు అప్పగించారు. ఈ సందర్భంగా అటవీ అధికారులు ఆయనను అభినందించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కేసముద్రం రూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా నివారణ వైద్యాధికారి గోపిచంద్‌ప్రజలకు సూచించారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పర్యటించిదోమల నివారణకు స్ప్రింగ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ఎక్కువ ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల్లోనీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కాచి వల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ఆయన వెంటసర్పంచ్ సారయ్య, ఏఎన్ఎం రాణి, సంధ్య తదితరులు ఉన్నారు.



## బాధిత కుటుంబానికి ఉషా దయాకర్ రావు పరామర్శ



రాయపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి తండ్రి జినుగు బుచ్చిరెడ్డి గురువారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు, మండల ఎన్నికల ఇంచార్జి గుడిపుడి గోపాల్ రావులు నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరికెడ్‌లో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

రాయపర్తి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త



మండల కేంద్రంతో పాటు మండలంలోని పెరికెడ్ గ్రామాలలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను గురువారం ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, జిల్లా నాయకురాలు కాంచనపల్లి వనజారాణి, సర్పంచులు చిన్నాల తార శ్రీ రాజబాబు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కోదాటి దయాకర్, చిన్నాల వనజలక్ష్మినారాయణ, ఎంపీటీసీ బండి అనుసూరాజబాబు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీతిఅయోగ్ సభకు ప్రజాప్రతినిధులు



గంగారం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న నీతిఅయోగ్ సదస్సుకు గంగారం మండలం నుండి ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు ఆధ్వర్యంలో పలువురు ప్రజాప్రతినిధులు గురువారం తరలివెళ్లారు. ప్రభుత్వ ఆహ్వానం మేరకు ప్రజాప్రతినిధుల బృందం ఈ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. మండలానికి చెందిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇర్ప సూరయ్యతో పాటు సర్పంచ్‌లు చుంచ వెంకటలక్ష్మిమహేందర్, చింత సారక్కబక్కయ్య, ఇస్లావత్ బాలకృష్ణ, ఈసం కాంతారావు, ఎంపిడిఓ అపర్ణ తదితరులు ఢిల్లీకి వెళ్లిన వారిలో ఉన్నారు.

## నేటి నుండి బిజెపి ప్రజా ఆశీర్వాదయాత్ర

గూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త
పల్లెపల్లెకు బిజెపి-ఇంటింటికి హుసేన్‌నాయక్ పేరుతో బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ ఆధ్వర్యంలో మానుకోట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో కొనసాగిస్తున్న ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా గూడూరు మండలంలో రెండవ విడతయాత్ర ఈనెల 29 నుండి నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో 10వరోజు యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని జగన్నాయకుల గూడెం, అప్పరాజుపల్లి, జంగుతండా, గోవిందాపురం, దుబ్బగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో హుసేన్‌నాయక్ ఇంటింటికి పాదయాత్ర ఉంటుందని, పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున ఈ పాదయాత్ర కార్యక్రమానికి తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# వైద్య రంగంలో దేశానికే తలమానికంగా తెలంగాణ రాష్ట్రం

## మంత్రి హరీష్ రావు

**నర్సంపేట, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

వైద్యరంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో మందుకు పోయిందని దేశానికే తలమానికంగా నిలుస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్ రావు అన్నారు.గురువారం నర్సంపేటలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహించిన సభలో మాట్లాడుతూ నర్సంపేటకు మెడికల్ కళాశాల వస్తుందని కలలో కూడా ఊహించలేదన్నారు. వరంగల్ జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజీని నర్సంపేటలో నెలకొల్పడం మీ అందరి అదృష్టం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని మంజూరు చేయడం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యమన్నారు.తెలంగాణ రాక ముందు కేవలం రెండు మెడికల్ కళాశాలలు మాత్రమే ఉండేవని తెలంగాణ ఏర్పాడిన తరువాత 29 కళాశాలలు నెలకొల్పమన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ధాన్యం ఉత్పత్తిలో,డాక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. నర్సంపేటలో మరో ఎంజీఎం ఆసుపత్రి ఉన్నట్టేనని కళాశాల పూర్తి అయిన తరువాత 150 మంది డాక్టర్లు నిరంతరం వైద్య సేవలు అందిస్తారని అన్నారు.గత సంవత్సరం 300 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశానని ఇప్పుడు రూ.180 కోట్లతో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.గతంలో ఎంబీబీఎస్ చదవాలంటే విద్యార్థులు విధేశాలకు వేళ్లేవారని ఇప్పుడు ఎక్కడివారు అక్కడే ఎంబీబీఎస్ చేసే అవకాశం వచ్చిందన్నారు. పేదలకు ఎవైద్యం అందించడం కోసం ప్రతి లక్ష జనాభాకు 22 మంది డాక్టర్లు ఉండే విధంగా చేశామన్నారు.సంవత్సరం లోపే మెడికల్ కాలేజీని నిర్మిస్తామన్నారు.కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పట్టుదలతో పాకాల, రంగాయ చెరువు, మాదన్నపేట చెరువులను అభివృద్ధి చేసి రెండు పంటలు పండేందుకు కృషి చేశామన్నారు. కాళేశ్వరం ద్వారా నీటిని తెచ్చుకొని నర్సంపేట వ్యాప్తంగా లక్ష ఎకరాల పంటకు సాగునీరు అందిస్తున్నాడన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు సరిపడా పెన్షన్లను ఇస్తున్నామన్నారు. దళిత బంధు, రైతు బంధు,బీసీ బంధు గృహలక్ష్మి ఇలా ఎన్నో పథకాలు అందిస్తున్నామన్నారు.50 శాతం సబ్సిడీతో 75 కోట్ల వ్యవసాయ యంత్రాలను అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేప్పే మాయమాటలకు మోసపోవద్దని అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు.జిల్లా ఇన్చార్జి మంత్రి దయాకర్ రావు, శిశు సంక్షేమ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని రాష్ట్రంలోనే నర్సంపేటను ముందుంచాడని కొనియాడారు.రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరోసారి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశ్వీదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కవిత, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపి సీతారాంనాయక్, మాజీ మంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఓడీసిఎంఎస్ చైర్మన్ రామాస్వామి నాయక్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, జెడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, డీఆర్‌డీవో సంపత్ రావు, మున్సిపల్ చైర్మన్ గుంటీ రజినీ కిషన్, డివిజన్‌లోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పిటీసీలు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.









# మంత్రి హరీష్ రావును స్వాగతించిన సత్యవతి

**రాథోడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెడ్కో చైర్మన్, ఏరువా సతీష రెడ్డి, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు**

**ములుగు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు హెలికాప్టర్‌లో వచ్చిన వైద్య, ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు ములుగుకు రాగా హెలీప్యాడ్ వద్ద స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎసీ ్ర గౌస్ ఆలం, ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, నాయకులు మెట్టు శ్రీనివాస్, సమ్మారావులు ఆయనకు పూల గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



# సేంద్రియ వ్యవసాయ పద్ధతులు భేష్

## నాబార్డ్ జియం డాక్టర్ హరిగోపాల్

**పర్వతగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త**

భూసార యాజయాన్య పద్ధతులు అవలంభిస్తున్న కార్యక్రమాలు విధానంపై భేష్ నాబార్డ్ జియం డాక్టర్ హరిగోపాల్ అన్నారు.గురువారం పర్వతగిరి మండలంలోని ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం మరియు మారి స్వచ్ఛంధ సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టు కార్యక్రమాల కొరై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి నాబార్డ్ అధికారులకు వివరిస్తూ ప్రజ్వల్ ఉత్పత్తిదారుల సంఘం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి ముఖ్యంగా భూసార పరీక్షలు చేస్తూ భూసార సమతుల్యతపై అవగాహన కల్పిస్తూ భూసార పెంపుదల కొరకై మహిళా సాధికారతను పెంపొందించాలని ఉద్దేశంతో మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ కంపోస్ట్ తయారు చేసి రైతులకు అందించడం జరుగుతుందని,హరిత హారం కాపాడాలని ఉద్దేశంతో నర్సరీల నుండి మొక్కలు రైతుల క్షేత్రాలలో పెట్టిస్తూ 25వేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని అదనపు ఆదాయం సమకూర్చుకోవడం కొరకై మామిడి మొక్కలను అందిస్తున్నట్లు,సమగ్ర సస్యరక్షణ యాజమాన్య పద్ధతులైనటువంటి లింగాకరణ బుటలు చిగురు ఆటాలు రైతులకు సంస్థ నుంచి పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.నాబార్డ్ జిఎం డాక్టర్ హరిగోపాల్ మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం,నాబార్డ్ సంయుక్తంగా చిన్న చిన్న కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు ఈ పరిశ్రమలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు విచ్చలవిడి రసాచనిక ఎరువులు పురుగు మందులు వాడకం వల్ల పర్యావరణ వినాశనానికి గురవుతుంది.దీనికి ప్రత్యమ్నయంగా ప్రజ్వల్ రైతుల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టు కార్యక్రమాలను అమలు చేయడం ఎంతో మంచిదని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, సీఈఓ పెద్దపెల్లి రామ్మూర్తి, నవజీవన్ రైతు సహకార సంఘం అధ్యక్షులు బానోత్ వెంకన్న, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్, ప్రాజెక్టు సిబ్బంది తీటి శ్రీధర్, చింతం హిమ వర్షిని, ప్రజ్వల్ సలహా మండలి కమిటీ సభ్యులు రాములు, సంపత్ రావు, అరుణ, పద్మ, నవజీవన్ పాలకవర్గ సభ్యులు రవీందర్, పద్మ, భద్ర నాయక్, క్షేత్ర సిబ్బంది స్కైలాబ్ వెంకన్న, వేణు, శ్రీనివాస్, మమత, మౌనిక, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



# ఇంటి స్థలం దక్కేవరకు మీ వెంట మేముంటాం

## ఎంపీ డాక్టర్ వి.శివదాసన్

**వాజేడు ప్రభాతవార్త:**

గత 18 రోజులుగా వాజేడు గ్రామంలోని సర్వే నెంబర్ 11లో ఇంటి జాగా కోసం పోరాటం చేస్తున్న పేదలకు ఇంటి స్థలాలు దక్కేంతవరకు పేదల వెంట ఉంటామని ఎంపీ డాక్టర్ వి.శివ దాషన్ ఉద్ఘాటించారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూలీ రేట్లు, ఉపాధి అవకాశాలు, భూ సమస్య అంశాలపై గ్యానం వాసు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడుతూ.. పేదలకు భూములు ఇవ్వడానికి ముందుకు రాని ప్రభుత్వాలు, అంబానీకి ఆదాని కార్పొరేట్ శక్తులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చాకచక్యం ప్రభుత్వ భూములు అంటగడుతుందని, సాధారణ ఎస్టీ, ఎస్సీ, బీసీ పేదలకు ఇంటి జాగా ఇవ్వడానిఇకి సముఖతంగా లేకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ వైపు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. 18 రోజులుగా పోరాటం చేస్తున్న పేదల దగ్గరకి ఎర్రజెండా పార్టీ వాళ్ల తప్ప ఏ పార్టీ వారైనా కన్నెత్తి చూడకపోవడం బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పేదల పట్ల వారి వైఖరి స్పష్టం అవుతుందన్నారు. ఇదే స్థలాన్ని పెట్టుబడిదారులు ఆక్రమిస్తే అధికారులు ప్రభుత్వం వెంటనే చేరుకొని పంపకాలు చేపట్టేదని అదేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటిస్తూ పేదలపై రోజువారీగా నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెంచుతూ దోపిడీ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం పెంచుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అనుగుణంగా వ్యవసాయం కూలీలకు కూలీ రేట్లు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రనధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో భూ పోరాటాలు ఉధృతంగా నిర్వహిస్తామని అన్నారు. పాలక పార్టీలు పేదల మధ్య ఐక్యతను దెబ్బతీయడానికి అనేక కుయుక్తులు పడతారని, పేదలందరూ ఐక్యతతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంగం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి.నాగయ్య, వెంకట రాములు, రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, పొన్నం వెంకటేశ్వర్లు, కనకయ్య, రైతు సంఘం నాయకులు సూది కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ వాజేడు వెంకటాపురం ఏటూరునాగారం మండల కార్యదర్శిలు కొప్పుల రఘుపతి, కుమ్మరి శ్రీను, ఎండి.దావూద్, జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణబాబు, దేవయ్య, తోలేం ముత్తయ్య, చిన్న సౌమ్య, గొంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
హన్మకొండ జిల్లా : కాజీపేట, ధర్మసాగర్, దామెర, ఆత్మకూర్, శాయంపేట, సుబేదారి, నయింనగర్, వడ్డేపల్లి, బాలసముద్రం, విద్యా విభాగం , వైద్య విభాగం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364